


epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

AK NEWS 24X7

సంపుటి : 19 సంచిక : 163 | 06-09-2026 ఆదివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00

## 2034 వరకూ

# ఇందిరమ్మ రాజ్యమే

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

నల్లగొండ జిల్లా కాంగ్రెస్‌కు తిరుగులేని ఖిల్లా అని, నకిరేకల్ గడ్డ ఎప్పటికీ కాంగ్రెస్ అడ్డా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం నకిరేకల్‌లో ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ 'ప్రజా వికాస బహిరంగ సభ'లో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సభకు ముందు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణా, గోదావరి నదులు ఉప్పొంగినట్లుగా సభకు ప్రజలు జనసంద్రమై తరలివచ్చారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష బిఆర్ఎస్, కేసీఆర్, కేటీఆర్ లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు.






3 లో..

### కేసీఆర్ రాజీనామా చేయ్ లేకపోతే అసెంబ్లీకి రా

నకిరేకల్ బహిరంగ సభలో కేసీఆర్, కేటీఆర్‌లపై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు

30 నెలల పాలనపై సిద్దిపేట లేదా సిరిసిల్లలో చర్చకు సిద్ధమా?

బిఆర్ఎస్ 10 ఏళ్ల దోపిడీపై సమరశంఖం

పూరిస్తూ కేసీఆర్ రాజీనామాకు సీఎం ఓపెన్ ఛాలెంజ్



రేవంత్ రెడ్డి ఇంటికి ఒక

## న్యాయం.. ప్రజలకు మరో న్యాయమా?: రఘునందన్ రావు

రూపాయి రూపాయి కూడబెట్టుకుని నిర్మించుకున్న ఇళ్లను రాత్రికి రాత్రి 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ దారుణ నిర్ణయమని మెదక్ ఎంపీ రఘునందన్ రావు మండిపడ్డారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని సింఫనీ పార్క్ హోమ్స్ కాలనీలో 22ఏ భూముల సమస్యపై ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. అన్ని ప్రభుత్వ శాఖల అనుమతులతో 55 ఎకరాల్లో 1,500 ఇళ్ల నిర్మాణం జరిగి 12 ఏళ్లు గడుస్తోందని... ఇప్పుడు ఉన్నట్టుండి ఆ ఇళ్లను నిషేధిత జాబితాలో పెట్టడంపై కాలనీవాసులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని చెప్పారు.



నేపాల్ వరదల్లో శిథిలాల్లో

## చిక్కుకున్న ఇద్దరు.. 10 రోజుల తర్వాత..

నేపాల్‌లో ఇటీవల సంభవించిన భారీ వరదలు, కొండచరియలు విరిగిపడటంతో తీవ్ర విధ్వంసం చోటుచేసుకుంది. ఆగస్టు 26న సంభవించిన ఈ వరదలు హిమానీనదం కూలిపోవడం వల్ల ఏర్పడి ఉండవచ్చని అధికారులు చెబుతున్నారు. ఈ విపత్తులో ఇప్పటివరకు కనీసం 1,300 మంది మరణించగా, మరో 5,000 మందికి పైగా గల్లంతయ్యారని నేపాల్ విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. వరదలు, బురద, శిథిలాల మధ్య సహాయక బృందాలు రోజుల తరబడి గాలింపు చర్యలు చేపట్టాయి.

2



## కేసీఆర్ కు పట్టిన గతే రేవంత్‌కూ పడుతుంది: రాంచందర్ రావు

### 22ఏ నిషేధిత భూముల జాబితాపై విమర్శలు
### ధరణి పేరుతో ప్రజలను పీడించిన కేసీఆర్ ప్రభుత్వం ఓటమి
### రేవంత్ కూడా అదే బాటలో పయనిస్తూ తన గోతిని తానే తవ్వుకుంటున్నారని వ్యాఖ్య

సామాన్యుల ఆస్తులు, రైతుల పొలాలను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం భూదందా సాగిస్తోందని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు విమర్శించారు. 22ఏ నిషిద్ధ జాబితా పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల సొంత భూములను లాక్కునేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి నాయకత్వంలో ఈరోజు జరిగిన మహాధర్నాకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల భూములపై పడ్డ ఏ పాలకుడు చరిత్రలో బాగుపడలేదని హెచ్చరించారు.



## కేసీఆర్‌లానే రేవంత్ కూడా భూములమ్మే ప్రయత్నం: కిషన్ రెడ్డి



## స్క్రీన్ టైమ్ తగ్గేలా చూడటం అవసరం..

ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ అవార్డు పొందిన ఉపాధ్యాయులతో భారత ప్రధాని నరేంద్ర మోదీ ముఖాముఖీ నిర్వహించారు. ముఖాముఖీ సందర్భంగా పిల్లలు సెల్‌ఫోన్లకు బానిసలుగా మారటంపై ఆయన ఆసక్తికర కామెంట్లు చేశారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'స్క్రీన్ టైమ్ ఓ వ్యసనంలా మారింది. నాకో ఆలోచన వచ్చింది. మైదానంలో ఆడే ఆటలపై పిల్లలకు ఆసక్తి పెరిగేలా చేస్తే స్క్రీన్ అడిక్షన్ నుంచి వారు బయటపడే అవకాశం ఉంది. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు చాలా ముఖ్యం' అని అన్నారు.



సురేఖను కాపాడేందుకు చాలా

## ప్రయత్నించాం: టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్

: తెలంగాణలో కొండా సురేఖ బర్తరఫ్ అంశం సంచలనం రేపిన విషయం తెలిసిందే. మంత్రివర్గం నుంచి సురేఖ తొలగింపు, ఢిల్లీలో జరిగిన పరిణామాలపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈరోజు(శనివారం) మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. సురేఖను కాపాడేందుకు తీవ్రంగా ప్రయత్నించామని తెలిపారు. సురేఖ విషయంలో అందరం తమ వంతు ప్రయత్నం చేసినట్లు చెప్పారు. కొండా సురేఖ బర్తరఫ్ పూర్తిగా ఏఐసీసీ నిర్ణయమని.. ఆమె విషయంలో హైకమాండ్ ఒప్పుకోలేదని టీపీసీసీ చీఫ్ అన్నారు.



వెయ్యి రోజులుగా రాష్ట్రంలో

## రాబందు, రాక్షస పాలన సాగుతోంది: హరీశ్ రావు

తెలంగాణ రాష్ట్రంలో వెయ్యి రోజులుగా రాబందు, రాక్షస పాలన సాగుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. రాష్ట్రంలోని రైతులను రాబందుల్లా పీక్కుతింటున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై ఆయన నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలనకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఆందోళనలు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్నాయి.

# రాధాకృష్ణన్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం

పిల్లల భవిష్యత్ తరగతి గదుల్లోనే

గురువు గొప్పదనాన్ని ప్రతిఒక్కరూ తెలుసుకోవాలి

విద్యారంగంలో 17వ స్థానంలో తెలంగాణ..

పిల్లల ఎదుగుదల, భవిష్యత్‌కు పునాది వేసేది టీచర్లే

విద్యారంగంలో తెలంగాణ ఎన్నో విజయాలు

విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకొచ్చా

ప్రభుత్వ పాఠశాలలను ఉన్నతంగా తీర్చిదిద్దామ

బదిలీల సమస్యలను పరిష్కరించాం..

ఉత్తమ టీచర్లను గౌరవించుకుంటున్నాం...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**వికారాబాద్, అక్షరకలం ప్రతినిధి**

కొడంగల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. ఈ సందర్భంగా కొడంగల్‌లో నిర్వహించిన గురుపూజోత్సవానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతరత్న, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. పిల్లల భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని సర్వేపల్లి చెప్పేవారని తెలిపారు. గురువు గొప్పదనాన్ని ప్రతిఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు.

### విద్యారంగంలో 17వ స్థానంలో తెలంగాణ..

పిల్లల ఎదుగుదల, భవిష్యత్‌కు పునాది వేసేది టీచర్లే అని.. పిల్లలను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దేది టీచర్లే అని సీఎం చెప్పుకొచ్చారు. విద్యారంగంలో తెలంగాణ ఎన్నో విజయాలు సాధించిందన్నారు. విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకొచ్చామని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో విద్యారంగంలో 28వ స్థానంలో ఉన్న తెలంగాణ.. ఇప్పుడు 17వ స్థానానికి చేరిందంటే కారణం టీచర్లే అని కొనియాడారు. టీచర్లు తలచుకుంటే ఏదైనా సాధించగలరన్నారు. రెండేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను ఉన్నతంగా తీర్చిదిద్దామన్నారు. అన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వ బడుల్లో డ్రాపౌట్స్ పెరుగుతుంటే తెలంగాణ ప్రభుత్వ స్కూళ్లలో అడ్మిషన్లు పెరుగుతున్నాయని వెల్లడించారు. పాలిటెక్నిక్ కాలేజీల్లో 95శాతం సీట్లు భర్తీ అయ్యాయని తెలిపారు.

### బదిలీల సమస్యలను పరిష్కరించాం..

గతంలో టీచర్ల పదోన్నతులు, బదిలీల్లో జాప్యం జరిగిందని ముఖ్యమంత్రి విమర్శించారు. తాను వచ్చాక టీచర్లు అడగకపోయినా ప్రమోషన్లు ఇచ్చినట్లు చెప్పారు. 317 జీవోతో బదిలీల సమస్యలను పరిష్కరించామని.. కేకే కమిటీ ద్వారా సంస్కరణలు తీసుకొస్తున్నామని తెలిపారు. ప్రజాపాలన వచ్చాక 55 రోజుల్లోనే 10 వేల టీచర్ పోస్టులు ఇచ్చామన్నారు. గతంలో ఖూజ నోటిఫికేషన్ ఇస్తే ఎప్పుడు పరీక్ష జరుగుతుందో తెలియని పరిస్థితి ఉండేదని చెప్పుకొచ్చారు.

### ఉత్తమ టీచర్లను గౌరవించుకుంటున్నాం...

బీఆర్ఎస్ హయాంలో రూ.7 లక్షల కోట్లకుపైగా అప్పులు చేశారని రేవంత్ వ్యాఖ్యానించారు. ప్రతినెలా వందలాది మంది ఉద్యోగులు రిటైర్ అవుతున్నారని.. ప్రతి ఉద్యోగికి సగటున రూ.కోటి ఇవ్వాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఉద్యోగులకు వేల కోట్లు బాకీ పెట్టి ఫామ్‌హౌస్‌లో పడుకున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము వచ్చాకే ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇచ్చామన్నారు. టీచర్లను విదేశాలకు పంపించి అవగాహన ఇప్పించామని.. ఇవాళ 123 మంది ఉత్తమ టీచర్లను గౌరవించుకుంటున్నామని తెలిపారు.

### ఒక్క రోజైనా సెలవు తీసుకోలేదు...

'వెయ్యి రోజుల ప్రజాపాలన పూర్తిచేసుకున్నాం.1000 రోజుల్లో నేను ఒక్క రోజైనా సెలవు తీసుకోలేదు.. ఇంకొకాయన వెయ్యి రోజుల్లో ఒక్కరోజు కూడా బయటకు రాలేదు. రెండేళ్ల సమయం ఇస్తే మీ సమస్యలన్నీ పరిష్కరిస్తా. 2028 డిసెంబర్ లేదా 2029 మార్చిలో ఎన్నికలు రావొచ్చు. ఆ రోజు పరీక్ష రాయడానికి మళ్లీ మీ దగ్గరికే వస్తా. సమస్యలు పరిష్కరించకపోతే.. నేను రాసే ఎన్నికల పరీక్షకు మీరే మార్కులు వేయండి. టీచర్లు రాజకీయ నాయకుల ట్రాప్‌లో పడొద్దు. విద్యార్థులు అమాయకంగా మోసపోవద్దు. కొందరు రాజకీయ నాయకులు స్వార్థ ప్రయోజనాల కోసం మిమ్మల్ని అడ్డంపెట్టుకుని మమ్మల్ని బ్లాక్‌మెయిల్ చేయాలని చూస్తున్నారు. కేకే కమిటీతో చర్చించి మాకు సూచనలు ఇవ్వండి' అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## స్క్రీన్ టైమ్ తగ్గేలా చూడటం అవసరం..

### ఉపాధ్యాయులకు ప్రధాని మోదీ సూచన..

**న్యూఢిల్లీ,**

ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ అవార్డు పొందిన ఉపాధ్యాయులతో భారత ప్రధాని నరేంద్ర మోదీ ముఖాముఖీ నిర్వహించారు. ముఖాముఖీ సందర్భంగా పిల్లలు సెల్‌ఫోన్లకు బానిసలుగా మారటంపై ఆయన ఆసక్తికర కామెంట్లు చేశారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'స్క్రీన్ టైమ్ ఓ వ్యసనంలా మారింది. నాకో ఆలోచన వచ్చింది. మైదానంలో ఆడే ఆటలపై పిల్లలకు ఆసక్తి పెరిగేలా చేస్తే స్క్రీన్ అడిక్షన్ నుంచి వారు బయటపడే అవకాశం ఉంది. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు చాలా ముఖ్యం' అని అన్నారుఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'కొన్ని ప్రధాన నగరాల్లోని విశ్వవిద్యాలయాలలో డ్రెస్ కోడ్ వివాదానికి సంబంధించి, చాలావరకు అవగాహన లోపం కనిపిస్తోంది. కొన్నిసార్లు ఎటువంటి వివరణ ఇవ్వకుండానే విద్యార్థులపై నిబంధనలను రుద్దుతున్నారు. ఉపాధ్యాయులు డ్రెస్ కోడ్ చుట్టూ చోటుచేసుకుంటున్న పరిణామాలపై అవగాహన కలిగి ఉండాలి. ఇటువంటి చర్యల కారణంగా పిల్లల ప్రవర్తనలో ఏవైనా మార్పులు వస్తున్నాయా అని గమనించాలి. పిల్లల జీవితాలతో మమేకం కావడానికి మనం పాఠ్యపుస్తకాలు, సిలబస్‌లను దాటి ముందుకు రావాల్సిన అవసరం ఉంది' అని అన్నారు.

## మోదీ మాటల నుంచి స్ఫూర్తి పొందవచ్చు : బెల్జియం ప్రధాని

**న్యూఢిల్లీ,**

: భారత ప్రధాని నరేంద్ర మోదీపై బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ ప్రశంసల వర్షం కురిపించారు. ప్రపంచంలో అత్యంత స్ఫూర్తిదాయకమైన నేతల్లో ప్రధాని మోదీ ఒకరని పేర్కొన్నారు. మోదీవి హేతుబద్ధమైన ఆలోచనలు అని కీర్తించారు. ఆయన చెప్పిన వాటిని మనం అనుసరించాలని పేర్కొన్నారు. మోదీ వివేకవంతమైన నిర్ణయాలు తీసుకుంటారని తెలిపారు. ప్రధాని మోదీ.. తెలివైన నాయకుడని ఆభివర్ణించారు. శనివారం దేశ ఆర్థిక రాజధాని ముంబై వేదికగా భారత్ – యూరోపియన్ యూనియన్ (ఈయూ) స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై ఇరు దేశాల మధ్య ఉన్నత స్థాయి చర్చలు జరిగాయి.ఈ సందర్భంగా బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ మాట్లాడుతూ.. భారత్‌లో పర్యటించడం గౌరవంగా ఉందన్నారు. శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని మోదీతో తాను సమావేశమయ్యానని పేర్కొన్నారు. ఆయనతో భేటీ కావడం గౌరవంగా ఉందన్నారు. గతంలో కోవిడ్ కారణంగా తన భారత పర్యటన రద్దయిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు.ప్రపంచంలోని పలువురు నాయకులు బెదిరింపు ధోరణిలో మాట్లాడతారని అన్నారు. కానీ భారత ప్రధాని మోదీ మాటలు.. స్ఫూర్తితోపాటు మార్గదర్శకత్వాన్ని అందిస్తాయని చెప్పారు. నరేంద్ర మోదీ మాటలను అనుసరించాలనిపిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా సుంకాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనుసరిస్తున్న వైఖరిని బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ ఎండగట్టారు.

## నేపాల్ వరదల్లో శిథిలాల్లో చిక్కుకున్న ఇద్దరు.. 10 రోజుల తర్వాత..

**ఇంటర్నెట్ డెస్క్:**

నేపాల్‌లో ఇటీవల సంభవించిన భారీ వరదలు, కొండచరియలు విరిగిపడటంతో తీవ్ర విధ్వంసం చోటుచేసుకుంది. ఆగస్టు 26న సంభవించిన ఈ వరదలు హిమానీనదం కూలిపోవడం వల్ల ఏర్పడి ఉండవచ్చని అధికారులు చెబుతున్నారు. ఈ విపత్తులో ఇప్పటివరకు కనీసం 1,300 మంది మరణించగా, మరో 5,000 మందికి పైగా గల్లంతయ్యారని నేపాల్ విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. వరదలు, బురద, శిథిలాల మధ్య సహాయక బృందాలు రోజుల తరబడి గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలో బురద, శిథిలాల మధ్య 10 రోజులుగా చిక్కుకున్న ఓ చైనా కార్మికుడితో పాటు 64 ఏళ్ల నేపాల్ వృద్ధురాలిని సహాయక బృందాలు సురక్షితంగా రక్షించాయి. జలవిద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించిన సొరంగంలో చిక్కుకున్న ఓ చైనా కార్మికుడిని సహాయక బృందాలు సజీవంగా బయటకు తీశాయి. శుక్రవారం ఇదే ప్రాంతంలోని త్రిశూలి 3ఏ జలవిద్యుత్ కేంద్రం సొరంగం నుంచి ఇద్దరు నేపాలీ కార్మికులను రక్షించిన విషయం తెలిసిందే. తాజాగా చైనా కార్మికుడిని కూడా సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. నేపాల్ సైనిక సిబ్బంది, దక్షిణ కొరియాకు చెందిన విపత్తు నిర్వహణ నిపుణులు కలిసి ఈ రక్షణ చర్యలు చేపట్టారు. 225 మీటర్ల పొడవైన సొరంగం నుంచి కార్మికుడిని బయటకు తీసుకొచ్చిన వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం అతడిని హెలికాప్టర్‌లో ఆసుపత్రికి తరలించారు.

## కేసీఆర్‌లానే రేవంత్ కూడా భూములమ్మే ప్రయత్నం: కిషన్ రెడ్డి

**హైదరాబాద్,**

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో ధరణి పేరుతో బీఆర్ఎస్ మోసం చేసిందని.. ఇప్పుడు భూభారతి పేరుతో కాంగ్రెస్ అవినీతికి తెరలేపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూములు దోచుకోవడానికే 22ఏ తీసుకొచ్చారని అన్నారు. పట్టాలు, పర్మిషన్లు ఉన్న భూములను 22ఏలో చేర్చారని మండిపడ్డారు. కేసీఆర్‌లానే రేవంత్ కూడా భూములమ్మే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం భూములు అమ్మడమే అంటూ వ్యాఖ్యానించారు. భూములు అమ్మకపోతే ప్రభుత్వం నడవలేని పరిస్థితి ఉందని కేంద్ర మంత్రి దుయ్యబట్టారు. వక్ఫ్ భూములపై తప్ప అన్ని భూములపై సీఎం రేవంత్ కన్నేశారని విమర్శించారు. ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా తెలంగాణలో భూములు అమ్మాలని.. ఢిల్లీలోని కాంగ్రెస్‌కు ఇవ్వాలంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణను == రియల్ ఎస్టేట్ సంస్థగా మార్చారంటూ కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.



## వెయ్యి రోజులుగా రాష్ట్రంలో రాబందు, రాక్షస పాలన సాగుతోంది: హరీశ్ రావు

**సిద్దిపేట,**

తెలంగాణ రాష్ట్రంలో వెయ్యి రోజులుగా రాబందు, రాక్షస పాలన సాగుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. రాష్ట్రంలోని రైతులను రాబందుల్లా పీక్కుతింటున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై ఆయన నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలనకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఆందోళనలు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్నాయి. శనివారం దుబ్బాక నియోజకవర్గంలోని హబ్సీపూర్ క్రాసింగ్ వద్ద 'రైతు పొలికేక' కార్యక్రమంలో ఎమ్మెల్యేలు హరీశ్ రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డితో పాటు భారీగా రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ కోసం నాడు ఈ తరహాలో ఉద్యమించామన్నారు. కానీ సీఎం రేవంత్ రెడ్డి పుణ్యమా అని నేడు మళ్లీ రోడ్లపైకి వస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 24 గంటల విద్యుత్ కాస్తా ఐదారు గంటలకు పడిపోయిందని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కరెంట్ కోసం ఎదురు చూసే రోజులు ఉన్నాయా? అని ఈ సందర్భంగా రైతులను ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ చెప్పిన పాత రోజులు మళ్లీ వచ్చాయని చెప్పారు. ఉచిత కరెంట్ కాస్తా ఉత్త కరెంట్ అయిందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.నాడు కరోనా సమయంలోనూ రైతుబంధు ఆగలేదని హరీశ్ రావు గుర్తు చేశారు. రైతుల మీద కేసీఆర్‌కు ప్రేమ ఉండేదని.. మరి సీఎం రేవంత్ రెడ్డికి ఏమైందని హరీశ్ రావు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఉన్న రైతుబంధుకు ఎసరు పెట్టారంటూ సీఎం రేవంత్‌పై ఆయన నిప్పులు చెరిగారు. ఈ మూడేళ్లలో రేవంత్ రెడ్డి రూ.29 వేల కోట్ల రైతు బంధు ఎగ్గొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతు బీమాను బంద్ చేశారని హరీశ్ రావు మండిపడ్డారు. యాప్‌లో బుక్ చేస్తే 15 రోజుల దాకా డీఏపీ ఇవ్వడం లేదన్నారు. షాపులో లేని యూరియా యాప్‌లోకి ఎలా వస్తుందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. యూరియా ధరలను బీజేపీ ప్రభుత్వం పెంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కాంగ్రెస్, బీజేపీ వాళ్లు రైతుల ఉసురు పోసుకుంటున్నారని మండిపడ్డారు. కేంద్రం ఏ పంట ఎంత కొనుగోలు చేయమంటే.. అంతే కొనుగోలు చేస్తామని సీఎం అంటున్నారన్నారు.ఈ మూడేళ్లలో ఉమ్మడి మెదక్ జిల్లాల్లో ఒక్క ఎకరా భూ సేకరణ చేయలేదని, జానెడు కాలువ కూడా తవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై



ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టును సీఎం రేవంత్ నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మేడిగడ్డ వద్ద చిన్న మరమ్మతు చేయమంటే.. కూలింది కూలింది అంటూ ఆ ప్రాజెక్టును నిరూపయోగం చేశారని చెప్పారు. ఇది కాలం తెచ్చిన కరవు కాదని.. రేవంత్ రెడ్డి తెచ్చిన కరవు అని అభివర్ణించారు. మేడిగడ్డ వద్ద 44 వేల క్యూసెక్కుల నీళ్లు పారుతున్నాయని మాజీ మంత్రి వివరించారు. మోటార్ ఆన్ చేస్తే మల్లన్న సాగర్‌కు నీళ్లు వస్తాయని చెప్పారు. వెయ్యి రోజుల పాలనలో వెయ్యి అబద్ధాలు, వెయ్యి ఓట్లు, భూ కబ్జాలు తప్ప మరేమీ లేవన్నారు. యాప్‌లు పోవాలంటే సీఎం రేవంత్ రెడ్డిని పదవి నుంచి దించాలని రైతులకు ఆయన స్పష్టం చేశారు. రైతు బంధు ఎప్పటిలాగా రావాలంటే అధికారంలోకి కేసీఆర్ రావాలని హరీశ్ రావు స్పష్టం చేశారు.

## సురేఖను కాపాడేందుకు చాలా ప్రయత్నించాం: టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్

**హైదరాబాద్,**

: తెలంగాణలో కొండా సురేఖ బర్తరఫ్ అంశం సంచలనం రేపిన విషయం తెలిసిందే. మంత్రివర్గం నుంచి సురేఖ తొలగింపు, ఢిల్లీలో జరిగిన పరిణామాలపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈరోజు(శనివారం) మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. సురేఖను కాపాడేందుకు తీవ్రంగా ప్రయత్నించామని తెలిపారు. సురేఖ విషయంలో అందరం తమ వంతు ప్రయత్నం చేసినట్లు చెప్పారు. కొండా సురేఖ బర్తరఫ్ పూర్తిగా ఏఐసీసీ నిర్ణయమని.. ఆమె విషయంలో హైకమాండ్ ఒప్పుకోలేదని టీపీసీసీ చీఫ్ అన్నారు.ఇక, క్యాబినెట్ విస్తరణపై మాట్లాడిన మహేశ్.. ఇప్పట్లో మంత్రివర్గ విస్తరణ లేనట్లే అని స్పష్టం చేశారు. ఢిల్లీలో క్యాబినెట్ విస్తరణపై చర్చ జగలేదన్నారు. కేవలం కొండా సురేఖ, చిన్నా రెడ్డి అంశంపైనే చర్చ జరిగినట్లు చెప్పుకొచ్చారు. క్యాబినెట్ విస్తరణపై హైకమాండ్ నుంచి ఎలాంటి సమాచారం లేదని తెలిపారు. క్యాబినెట్ విస్తరణ ఎప్పుడు చేయాలనేది సీఎం రేవంత్ రెడ్డి ఇష్టమన్నారు. 'నాకు మంత్రి పదవి అన్న ప్రచారంపై సమాచారం లేదు' అని వెల్లడించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆశయాన్ని రేవంత్ నెరవేర్చారని టీపీసీసీ చీఫ్ అన్నారు. కుల సర్వే శాస్త్రీయంగా చేశామని తెలిపారు. రాబోయే వంద రోజులు దేశ వ్యాప్తంగా బీసీ హక్కుల గర్జన చేస్తామన్నారు. బీసీ హక్కుల కోసం జరిగే గర్జనను విజయవంతం చేయాలని మహేశ్ గౌడ్ పిలుపునిచ్చారు.

## కేసీఆర్ ఎందుకు రాజీనామా చేయాలి?: మాజీ మంత్రి కేటీఆర్

**కరీంనగర్,**

సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి విరుచుకుపడ్డారు. యువతకు స్కిల్ లేదంటున్న రేవంత్ రెడ్డి.. ఓటుకు నోటు దొంగ అంటూ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ వెయ్యి రోజుల మోసాలపై బీఆర్ఎస్ చేపట్టిన యువభేరి సభకు కేటీఆర్ హాజరై ప్రసంగించారు. లక్కీ లాటరీ తగిలి రేవంత్ ముఖ్యమంత్రి అయ్యారని అన్నారు. ప్రధాని మోదీని గడగడలాడించిన యువతకు రేవంత్ ఓ లెక్క కాదన్నారు. తెలంగాణ యూత్ డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ నాయకులు పెద్ద పెద్ద మాటలు చెప్పారని.. ఇప్పుడేమైందని ప్రశ్నించారు. జాబులు లేవని.. నోటిఫికేషన్‌లు లేవన్నారు. లూటిఫికేషన్‌లు మాత్రం బ్రహ్మాండంగా నడుస్తున్నాయని మండిపడ్డారు. వందరోజుల హామీలు నెరవేర్చక వెయ్యిరోజులు అవుతోందని అన్నారు.కేసీఆర్ ఎందుకు రాజీనామా చేయాలని కేటీఆర్ ప్రశ్నించారు. 'రాజీనామా ఎవరు చేయాలి?.. తెలంగాణ తీసుకొచ్చిన కేసీఆర్ రాజీనామా చేయాలా? ప్రజలను మోసం చేసిన రేవంత్ రాజీనామా చేయాలా' అని ప్రశ్నించారు. 420 మోసాలకు 420 సార్లు రేవంత్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌తో పెట్టుకోవద్దని హెచ్చరించారు. ఒక్క మంత్రిని బర్తరఫ్ చేయడం కాదని.. ప్రభుత్వాన్నే బర్తరఫ్ చేసే రోజులు ముందున్నాయన్నారు. కమీషన్ల కోసం మంత్రులు కొట్టుకుంటున్నారని దుయ్యబట్టారు. ఉద్యోగాలు ఇస్తామని అడ్డగోలు హామీలు ఇచ్చారని మండిపడ్డారు. రాహుల్ ఎందుకు హైదరాబాద్‌కు రావడం లేదని ప్రశ్నించారు. ఉద్యోగాలపై ఒక్కొక్కరూ ఒక్కో మాట చెబుతున్నారన్నారు. 1000 రోజుల్లో కాంగ్రెస్ ఇచ్చింది 16 వేల ఉద్యోగాలే అని తెలిపారు. పదేళ్లలో తాము 2.32 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని.. ఉద్యోగాల కల్పనపై చర్చకు కాంగ్రెస్ సిద్ధమా అంటూ కేటీఆర్ సవాల్ విసిరారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
హైద్రాబాద్ - రంగారెడ్డి -మేడ్చల్ మల్కాజ్‌గిరి

# ఘనంగా కోదండరాం జన్మదిన వేడుకలు

## .....రక్తదాన శిబిరం నిర్వహించిన జన సమితి నేతలు.

**హైదరాబాద్ కరస్పాండెంట్: ( అక్షర కలం : సెప్టెంబర్ 5,)**





శాసనమండలి సభ్యుడు తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం కోదండరాం జన్మదిన వేడుకలు ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ఎం నరసయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో సుమారు 17 మంది యువకులు రక్తం దానం చేసి సేవా దృక్పథాన్ని చాటిచెప్పారు. రక్తదానం చేసిన యువకులకు కోదండరాం చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. నరసయ్య అధ్యక్షతన జరిగిన సభలో ప్రొఫెసర్ ఎం కోదండరాం మాట్లాడుతూ నాయకుల జన్మదిన సందర్భంగా కార్యకర్తలు అభిమానులు సేవా కార్యక్రమాలను నిర్వహించి పేద ప్రజలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బదురుద్దీన్ మాట్లాడుతూ రక్తదాన శిబిరం నిర్వహించిన పార్టీ నాయకులను అభినందించారు. కోదండరాం ను సత్కరించి అభినందించిన వారిలో నగర ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ అఫ్జల్, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు చంద్రగిరి సత్యనారాయణ, బీసీ సెల్ అధ్యక్షుడు జస్వంత్ కుమార్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ అలీ నగర ఉపాధ్యక్షులు జయపాల్ రెడ్డి, లక్ష్మణ్,కోశాధికారి సురేష్, బిగిల్ సెల్ కన్వీనర్ ఇస్మాయిల్, మహిళా జన సమితి నాయకులు పుష్పనీలా సక్కుబాయి కార్మిక నాయకులు ఆకుల శ్రీనివాస్, జహీర్,బాలరాజు, బలవంత రెడ్డి,కృష్ణ, నాయకులు బి. రమేష్, పాషా, సదానంద్, నాగభూషణం, సుధాకర్, జవహర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, కార్యాలయ ఇన్చార్జి హనుమంత్ రెడ్డి, విద్యార్థి జన సమితి ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, వివిధ జిల్లాల నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# ఎంపీ వద్దిరాజు మాజీ లోకసభ సభ్యులు నామతో కలిసి జ్యోత్స్న ఆస్పత్రిని సందర్శించారు

**అక్షరకలం/ ఖమ్మం ప్రతినిధి:**



బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర,ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావులు శనివారం సాయంత్రం ఖమ్మం నెహ్రూ నగర్ లోని డాక్టర్ జ్యోత్స్న మెటర్నిటీ, ఫెర్టిలిటీ ఆస్పత్రిని సందర్శించారు.తమ ఆహ్వానం మేరకు ఆస్పత్రి ని సందర్శించేందుకు విచ్చేసిన రవిచంద్ర, నాగేశ్వరరావులకు డాక్టర్ పెద్దినేని శ్రీకాంత్, డాక్టర్ ఎన్.జ్యోత్స్న పెద్దినేని,వారి సిబ్బంది పుష్పగుచ్ఛాలిచ్చి ఆత్మీయ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రవిచంద్ర, నాగేశ్వరరావులు ఆస్పత్రిని నెలకొల్పిన శ్రీకాంత్, జ్యోత్స్నలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు, మెరుగైన వైద్య సేవలందిస్తూ అందరి మన్ననలు పొందాల్సిందిగా ఆకాంక్షించారు. వద్దిరాజు,నామలను శ్రీకాంత్ శాలువాలతో సత్కరించి,జ్ఞాపికలు ప్రదానం చేశారు,ఆస్పత్రి సందర్శనకు వచ్చినందుకు గాను ధన్యవాదాలు చెప్పారు.

# దేశవ్యాప్త సమగ్ర కులగణన చేయాలి

## తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్‌గౌడ్

**అక్షర కలం/ఖమ్మం ప్రెస్ క్లబ్: సెప్టెంబర్, 5:**




దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన చేపట్టాలని తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖచ్చితంగా ఎస్సి, ఎస్‌టిల మాదిరిగా బిసిలకు క్యాస్ట్, సబ్ క్యాస్ట్ కాలమ్ పెట్టాలని పేర్కొన్నారు. బిసిల గణన లేకపోవడంతో నష్టపోతున్నారని అన్నారు. అంతేగాకుండా సబ్ క్యాస్ కాలమ్ లేకపోవడంతో బిసిల్లోని ఉప కులాల జనాభా తెలియడం లేదన్నారు. దీని వల్ల ఏ కులం ఎంత జనాభా అన్నది అర్థంగాకుండా పోతోందన్నారు. అందుకే బిసిల్లోని ఉప కులాల కాలమ్ పెట్టి జనగణన చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజు రీయంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 8, 9 జీవోలను రద్దు చేయాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ బిసి సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పాదిల సతీష్ యాదవ్, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి యలమందల జగదీష్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు బత్తుల వీరబాబు, స్టేట్ యూత్ వైస్ ప్రెసిడెంట్ కొత్తా వినయ్‌బాబు, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు కొరివి ధనలక్ష్మీ, నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు గౌడ్, రావుస్వామి, రాజేష్, పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులను సన్మానించిన కాంగ్రెస్ నాయకుడు సుధాకర్




**మేడ్చల్, సెప్టెంబర్ 5 (అక్షరకలం):**

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 299 డివిజన్ లోని సెయింట్ క్లారెట్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శనివారం విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా డా. రెవరెండ్ ఫాదర్ స్టానిస్లాస్ అలాగే గుండ్ల పోచంపల్లి కాంగ్రెస్ నాయకుడు మారేపల్లి సుధాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మారేపల్లి సుధాకర్ పాఠశాల ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అతిథులు పేర్కొన్నారు. విద్యార్థులు పాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఉపాధ్యాయులపై తమ ప్రేమ, గౌరవాన్ని చాటుకున్నారు.

# సెయింట్ థెరిసా పాఠశాలలో ఘనంగా టీచర్స్ డే వేడుకలు



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 05:**

జిల్లాలోని రేపల్లెవాడ సెయింట్ థెరిసా పాఠశాలలో టీచర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని టీచర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అంటోనీ, వైస్ ప్రిన్సిపాల్ ప్రిన్స్, అకౌంటెంట్ సలోమి, మేనేజర్ మాథ్యూలు మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, మంచి సంస్కారాలను అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనదని తెలిపారు. ఉపాధ్యాయుల ప్రాధాన్యతను, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో గురువుల పాత్రను వివరించారు. విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకులుగా నిలుస్తున్న ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు టీచర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు చేసిన ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, పాటలు, ప్రసంగాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 2034 వరకూ ఇందిరమ్మ రాజ్యమే

## కేసీఆర్ రాజీనామా చేయ్ లేకపోతే అసెంబ్లీకి రా

## నకిరేకల్ బహిరంగ సభలో కేసీఆర్, కేటీఆర్‌లపై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు

## 30 నెలల పాలనపై సిద్దిపేట లేదా సిరిసిల్లలో చర్చకు సిద్ధమా?

## బిఆర్ఎస్ 10 ఏళ్ల దోపిడీపై సమరశంఖం పూరిస్తూ కేసీఆర్ రాజీనామాకు సీఎం ఓపెన్ ఛాలెంజ్

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

నల్లగొండ జిల్లా కాంగ్రెస్‌కు తిరుగులేని ఖిల్లా అని, నకిరేకల్ గడ్డ ఎప్పటికీ కాంగ్రెస్ అడ్డా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం నకిరేకల్‌లో ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ 'ప్రజా వికాస బహిరంగ సభ'లో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సభకు ముందు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణా, గోదావరి నదులు ఉప్పొంగినట్లుగా సభకు ప్రజలు జనసంద్రమై తరలివచ్చారని ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రతిపక్ష బిఆర్ఎస్, కేసీఆర్, కేటీఆర్ లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు.

--1000 రోజుల పాలన వర్సెస్ 10 ఏళ్ల బిఆర్ఎస్ దోపిడీ..

బిఆర్ఎస్ పదేళ్ల పాలనకు, కాంగ్రెస్ 1000 రోజుల ప్రజా పాలనకు మధ్య తేడాను ప్రజలు పోల్చి చూడాలి. పండగ నాడు వచ్చే గంగిరెద్దుల మాదిరిగా బిఆర్ఎస్ నాయకులు తయారయ్యారని మండిపడ్డారు. బిఆర్ఎస్ తెచ్చిన ఏ మంచి పథకాన్ని తాము రద్దు చేయలేదని, కానీ బిఆర్ఎస్ నేతలు గతంలో ఓఆర్ఆర్ ను అమ్ముకొని, మింగి కుర్చీ దిగిపోయారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.30,000 కోట్లతో రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేశామని, గడిచిన 30 నెలల్లో రైతుల సంక్షేమం కోసం రూ.1.70 లక్షల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. రుణమాఫీపై సిద్దిపేట, సిరిసిల్ల లేదా అసెంబ్లీ వేదికగా చర్చకు రావలసిందిగా సవాల్ విసిరారు.

**మహిళా సంక్షేమం -- ప్రజా పాలన ప్రతిఫలాలు..**

ఉచిత బస్సు ప్రయాణం కోసం రూ.11,000 కోట్లు చెల్లించామని, దీనివల్ల ప్రతి మహిళకు నెలకు రూ.10,000 వరకు ఆదా అవుతోందని చెప్పారు. ఆటో డ్రైవర్లను ఉసిగొల్పినా ఈ పథకాన్ని ఆపేదే లేదన్నారు. మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ పవర్‌తో ఉపాధి కల్పించామని, శిల్పారామం పక్కన రూ.1,000 కోట్ల విలువైన భూమిని కేటాయించామని పేర్కొన్నారు.?1 కోటి 6 లక్షల రేషన్ కార్డుల ద్వారా 3 కోట్ల 48 లక్షల మందికి సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని.. బిఆర్ఎస్ కార్యకర్తలకు కూడా ఇవి అందుతున్నాయో లేదో ఆలోచించుకోవాలన్నారు.

**-పదవులు పేదలకే.. రావులకే కాదు..**

కేసీఆర్ సీఎం అయితే ఆయన కుటుంబ సభ్యులకే పదవులు దక్కాయని, కానీ రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక శంకర్ నాయక్, అద్దంకి దయాకర్, సిపిఐ నేత సత్యం లాంటి బడుగు, బలహీన వర్గాల నాయకులకు ఎమ్ఎల్‌సి పదవులు దక్కాయని తెలిపారు. నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్న బిఆర్ఎస్ హయాం ముగిసిందని, కాంగ్రెస్ రాగానే వరుసగా ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చి భర్తీ చేస్తున్నామని వివరించారు.

-కెటిఆర్, కేసీఆర్‌లపై తీవ్ర ఆగ్రహం..

కొండా సురేఖ, సీతక్క తనకు రాఖీ కడితే గౌరవించి స్వీట్ తినిపించానని, అది తమ సంస్కారమని రేవంత్ అన్నారు. "ఆస్తిలో వాటా ఇవ్వాల్సి వస్తుందని సొంత చెల్లెలిని మెడపట్టి బయటకు నెట్టిన కేటీఆర్‌కు సంస్కారం ఉందా?" అంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ?"నాలుగు ఇంగ్లీష్ ముక్కలు మాట్లాడితే గొప్పవాడివైపోతావా? గుంటూరులో చదువుకున్న తెలివితో తెలంగాణను బందిపోట్ల ముఠాలా దోచుకున్నారు" అని విమర్శించారు.

**2034 వరకూ కాంగ్రెస్ రాజ్యమే -- సీఎం ఓపెన్ ఛాలెంజ్...**

'రాబోయే రోజుల్లో నియోజకవర్గాల పునర్విభజనలో సీట్లు పెరిగితే 117, సీట్లు పెరగకపోతే 90 సీట్లతో 2029తో పాటు 2034 వరకు ఇందిరమ్మ రాజ్యమే ఉంటుంది. కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుంది. ఇప్పటికైనా కేసీఆర్ అసెంబ్లీకి రావాలి, లేదంటే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి" అని రేవంత్ రెడ్డి పవర్ ఫుల్ ఛాలెంజ్ విసిరారు.

**సభా వేదికపై ఆసక్తికర పరిణామం..**

నకిరేకల్ సభా వేదికపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. సభా వేదికపైనే వీరిద్దరూ కాసేపు ఆసక్తికరంగా ముచ్చటించడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.కాగా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.ఈ ప్రజా వికాస బహిరంగ సభలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నీటిపారుదల శాఖ శాఖ మంత్రి ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఎంఎల్ఏ లు వేముల వీరేశం, బీర్ల ఐలయ్య, ఎంఎల్సి లు నెల్లికంటి సత్యం, శంకర్ నాయక్, మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి, తుంగతుర్తి ఎంఎల్ఏ మందుల సామేలు, భువనగిరి ఎంఎల్ఏ కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నాగార్జున సాగర్ ఎంఎల్ఏ కుందూరు జయవీర్ రెడ్డి, మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి, దేవరకొండ శాసన సభ్యులు బాలు నాయక్, డిసిసి అధ్యక్షులు పున్న కైలాస్ నేత, జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్, ఎస్పి శరత్ చంద్ర పవర్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు.

# ఉపాధ్యాయులకు పోలీసుల ఘన సన్మానం

**మేడ్చల్, సెప్టెంబర్ 5 (అక్షరకలం):**

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 298 పూడూరు కిష్టాపూర్ డివిజన్ లోని తెలంగాణ బాలికల సంక్షేమ గురుకుల పాఠశాలలో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి, మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అంజి రెడ్డి, సబ్‌ఇన్‌స్పెక్టర్ యతీష్ చంద్రతో పాటు మేడ్చల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులకు సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, మహిళలపై జరిగే నేరాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు సామాజిక బాధ్యత, క్రమశిక్షణ, మానవతా విలువలను అలవర్చుకుని సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని పోలీసు అధికారులు సూచించారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ఏఐకి పెరిగిన ఆదరణ

**నేటి యుగంలో ఎఐకి ఆదరణ బాగా పెరింగిందని చెప్పుకోవాలి. ప్రతీ సంస్థ దాదాపు ఎఐపై ఆధారపడటం మేడలు పెట్టాయి. ఆ దిశగా భారతదేశంలో 2024-2026 మధ్య ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సంబంధిత ఉద్యోగాల జీతాలు 23 శాతం పెరిగాయని, అదే సమయంలో కొన్ని సాంప్రదాయ టెక్నాలజీ ఉద్యోగాల జీతాలు తగ్గాయని, ఇది ఉద్యోగ మార్కెట్‌లో వేతన వ్యత్యాసాన్ని పెంచుతోందని తెలిపింది. జాబ్స్ ప్లాట్‌ఫామ్ ఫౌండిట్ విడుదల చేసిన ఈ నివేదిక ప్రకారం, గత సంవత్సరం ఏఐ రంగం వార్షిక ప్రాతిపదికన 12 శాతం జీతాల వృద్ధిని నమోదు చేసింది. ఇది పరిశీలించిన విభాగాలలో అత్యధికం. దీని తర్వాతి స్థానాల్లో కంప్యూటర్ అండ్ నెట్‌వర్క్ సెక్యూరిటీ- సెమీకండక్టర్స్ చెరో 9 శాతం వృద్ధిని నమోదు చేశాయి. గత రెండేళ్లుగా కంప్యూటర్ హార్డ్‌వేర్ మరియు ఇ-కామర్స్ వంటి రంగాలలో జీతాలు తగ్గుముఖం పట్టగా, ఐటీ సేవల రంగంలో జీతాలు స్తంభించిపోయాయని నివేదిక పేర్కొంది.**

0-3 సంవత్సరాల అనుభవం ఉన్న ఎంట్రీ-లెవల్ ఏఐ నిపుణులు సంవత్సరానికి రూ. 8.87-15.41 సంపాదిస్తుండగా, 15 సంవత్సరాల కంటే ఎక్కువ అనుభవం ఉన్నవారికి ఇది రూ. 70.99-89.24 లక్షల వరకు పెరుగుతుంది. ఏఐ వేతనాలు ప్రాంతాన్ని బట్టి గణనీయంగా




మారుతూ ఉంటాయి. ఇది ప్రత్యేక నైపుణ్యం ఉన్న యజమానులు, పరిణతి చెందిన టెక్నాలజీ ఎకోసిస్టమ్‌లు ఎక్కడ కేంద్రీకృతమై ఉన్నాయో ప్రతిబింబిస్తుంది. ఉత్పత్తి సంస్థలు, ఏఐ-కేంద్రీకృత స్టార్టప్‌లు, ప్రపంచ సామర్థ్య కేంద్రాల సాంద్రత కారణంగా, బెంగళూరు భారతదేశంలో అత్యధిక వేతనాలు ఇచ్చే మార్కెట్‌గా కొనసాగుతోంది. బెంగళూరులో సీనియర్ ఏఐ నిపుణులు సంవత్సరానికి రూ. 61.70-91.25 లక్షలు సంపాదిస్తున్నారు. ఇది ఎన్‌సిఆర్ లేదా ముంబై కంటే సుమారు 10-15 శాతం ఎక్కువ, సీనియర్ స్థాయిలో చెన్నై కంటే 40 శాతం వరకు అధికం. విస్తరిస్తున్న జిసిసి, ఉత్పత్తి ఇంజనీరింగ్ పెట్టుబడుల మద్దతుతో హైదరాబాద్ దీనికి గట్టి పోటీదారుగా ఎదుగుతోంది. సైబర్‌సెక్యూరిటీ రంగంలో గరిష్ట వేతన పరిమితి సంవత్సరానికి రూ. 97.81 లక్షలు, ఇది పరిశీలించిన అన్ని విభాగాలలోకెల్లా అత్యధికమని నివేదిక పేర్కొంది. దీనికి విరుద్ధంగా, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ- ఐటి సర్వీసెస్‌లో ప్రారంభ వేతనం సంవత్సరానికి రూ. 2.68-5.08 లక్షలతో మొదలై, 15 ఏళ్లకు పైబడిన వారికి సంవత్సరానికి రూ. 57.55--72.13 లక్షలకు చేరుకుంటుంది. గత ఏడాదితో పోలిస్తే ఈ రెండు విభాగాలలోనూ వేతనాల్లో 1 శాతం తగ్గుదల నమోదైంది. కంపెనీలు దేనికి అధిక వేతనం చెల్లించాలనే విషయంలో ఎంపిక చేసుకుంటున్నాయి. కేవలం అనుభవం మాత్రమే ఇకపై అత్యధిక జీతాల పెంపును అందించడం లేదు. ఒక నైపుణ్యం వ్యాపారానికి అవసరమైన సామర్థ్య లోపాన్ని పూరిస్తుందా లేదా అన్నదే ముఖ్యం. అది ఏఐ వ్యవస్థలను నిర్మించడం, మౌలిక సదుపాయాలను భద్రపరచడం, ఫ్యాక్టరీలను ఆటోమేట్ చేయడం లేదా ప్రత్యేకమైన ఆరోగ్య సంరక్షణను అందించడం వంటివి కావచ్చునని ఫౌండిట్ సీఈఓ తరుణ్ సిన్హా అన్నారు. వ్యాపార అవసరాలు మారుతున్న కొద్దీ, తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకుంటూ, నవీకరించుకునే వారి జీతాలు కూడా క్రమంగా పెరుగుతాయని నిపుణులు అర్థం చేసుకోవాలని సిన్హా అన్నారు. టెక్నాలజీ రంగం వెలుపల జీతాల పెరుగుదల, కొత్త సామర్థ్యాలను పెంపొందించుకునే రంగాలలో కేంద్రీకృతమై ఉంది. గత రెండేళ్లలో, సెమీకండక్టర్ల రంగంలో 17 శాతం (మొదట 7 శాతం, ఆ తర్వాత 9 శాతం), ఇండస్ట్రియల్ ఆటోమేషన్ రంగంలో 13 శాతం (మొదట 5 శాతం, ఆ తర్వాత 8 శాతం) జీతాలు పెరిగాయి. ఈ రెండూ గత రెండేళ్లలో మరింత వేగవంతమయ్యాయి. ఇండస్ట్రియల్ ఆటోమేషన్‌లో సీనియర్ జీతాలు రూ. 58.90 లక్షల వార్షిక ప్యాకేజీకి, సెమీకండక్టర్లలో రూ. 48.49 లక్షల వార్షిక ప్యాకేజీకి చేరుకున్నాయి. గత ఏడాది ఆటోమోటివ్ రంగం 6 శాతం వృద్ధిని నమోదు చేసింది. మెడికల్ ప్రాక్టీస్ రంగంలో 8 శాతం జీతాల పెరుగుదల, సీనియర్ జీతాలు రూ. 56.70 లక్షల వార్షిక ప్యాకేజీకి చేరాయి. దీని తర్వాత మెడికల్ డివైసెస్ రంగంలో 6 శాతం, ఫార్మాస్యూటికల్స్ రంగంలో 4 శాతం వృద్ధి నమోదైంది. ఇక ఇదే కోణంలో ఎఐ కి ఆదరణ పెరిగితే ఆ రంగంలో రాణించే నిపుణులకు తిరుగుండదనేది నిపుణుల వాదన.

## నోబుల్ హైస్కూల్లో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం :

నారాయణపేట, సెప్టెంబర్,05(అక్షర కలం)

నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని నోబుల్ హైస్కూల్లో శనివారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠశాలలో తమకు కేటాయించిన తరగతులలో చక్కగా బోధిస్తూ తల్లిదండ్రులను గ్రామస్తులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నవనీత కరస్పాండెంట్



అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో విద్యార్థుల చక్కటి ప్రదర్శనకు ఆకర్షితులైన పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రశంసించారు. విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాల వల్ల బాధ్యత, నాయకత్వ లక్షణం, పదిమందిలో మాట్లాడే ధైర్యం తదితర అంశాలపై అవగాహన పెరుగుతుందని కాబట్టి ఇలాంటి కార్యక్రమాలు పాఠశాలలో ప్రతి ఏటా నిర్వహిస్తూ ఉంటామని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నవనీత, కరస్పాండెంట్ అనిల్ కుమార్, ఉపాధ్యాయులు అనిల్ కుమార్ రెడ్డి, జ్యోతి, తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గురువులే సమాజానికి మార్గదర్శకులు

### ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి.. జిల్లా ఎస్పీ డి.జానకి

### గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు ఘన సన్మానం

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 5. అక్షర కలం :

గురువుల సేవలు సమాజ నిర్మాణంలో ఎంతో కీలకమని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమని జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ అన్నారు. గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం పరిధిలోని పోలీస్ లైన్ ఉన్నత పాఠశాలలో శనివారం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ డి.జానకి పాఠశాలలోని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులకు




శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. "తల్లిదండ్రుల తర్వాత పిల్లలకు విద్యాబుద్ధులు, క్రమశిక్షణ, నైతిక విలువలు నేర్పించి వారి భవిష్యత్తుకు బాటలు వేసేది గురువులే. ఒక విద్యార్థిని మంచి పౌరుడిగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం. గురువు చూపించే మార్గదర్శకత్వం విద్యార్థి జీవితంపై జీవితాంతం ప్రభావం చూపుతుంది. అందుకే గురువులను గౌరవించుకోవడం మన సంస్కృతిలో ఎంతో విశిష్టమైన సంప్రదాయం" అని అన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక బాధ్యత, నైతిక విలువలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు మరింత చురుకైన పాత్ర పోషించాలని ఎస్పీ సూచించారు. ప్రస్తుత కాలంలో విద్యార్థులు సాంకేతికతను విస్తృతంగా వినియోగిస్తున్న నేపథ్యంలో వారిని సైబర్ నేరాలపై అప్రమత్తం చేయాల్సిన బాధ్యత కూడా ఉపాధ్యాయులపై ఉందన్నారు.

**సైబర్ మోసాలపై అవగాహన**

గురుపూజోత్సవ కార్యక్రమం అనంతరం ఉపాధ్యాయులు, అధ్యాపకులు, పాఠశాల సిబ్బందికి జిల్లా ఎస్పీ సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ మోసాలు, నకిలీ లింకులు, ఓటీపీ మోసాలు, నకిలీ ఉద్యోగాలు, పెట్టుబడి పేరుతో మోసాలు, సామాజిక మాధ్యమాల ద్వారా జరిగే మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. మోసం జరిగిన వెంటనే ఆలస్యం చేయకుండా స్పందిస్తే ఆర్థిక నష్టాన్ని తగ్గించే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, పాఠశాల ప్రధాన అధ్యాపకులు మహమ్మద్ సజీద్ హుస్సేన్, ఆర్ఐలు కృష్ణయ్య, నగేష్, ఇతర పోలీసు అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఖమ్మంలో కదం తొక్కిన బీఆర్ఎస్ యువత...పాల్గొన్న మాజీ ఎంపీ నామ, మాజీ మంత్రి పువ్వాడ

ఖమ్మంలో హోరెత్తిన బీఆర్ఎస్ యువత పోరుబాట

బీఆర్ఎస్ యువత పోరుబాట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీ నామ, మాజీ మంత్రి పువ్వాడ

ఖమ్మం, మధిర నియోజకవర్గాల్లో జరిగిన బీఆర్ఎస్ యువత పోరుబాట కార్యక్రమాల్లో మాజీ ఎంపీ నామ

తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్‌పై విమర్శలు అర్థరహితం

ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేదు?

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు అబద్ధపు మాటలు చెప్పి, అలవికాని హామీలు, ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి కేసీఆర్ గారిని ఓడించలేమని భావించి, ఢిల్లీ నుంచి రాహుల్ గాంధీని కూడా తెలంగాణకు తీసుకొచ్చి ఆయనతో సైతం చెప్పించి సమాజంలోని అన్ని వర్గాల వారిని మోసం చేసిన ఘనత తెలంగాణ కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు



ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ యువత పోరుబాట కార్యక్రమంలో భాగంగా శనివారం ఖమ్మం నగరం, మధిర అసెంబ్లీ నియోజకవర్గం చింతకాని మండలం నాగులవంచలో నిర్వహించిన కార్యక్రమాల్లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ యువత, విద్యార్థి లోకానికి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. భారతదేశ చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లా ఏ ప్రభుత్వం కూడా ప్రజలను మోసం చేయలేదని పేర్కొన్నారు. ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి రాగానే నిరుద్యోగుల పట్ల వివక్ష చూపారని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మూడేళ్ల పాలనలో ఆరు లక్షల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉందని, కానీ ఆ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది శూన్యమని మండిపడ్డారు. తల్లిదండ్రులు కష్టపడి తమ పిల్లలను చదివిస్తే, ఈ రోజు యువతకు ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు ప్రతి నెలా మహాలక్ష్మి పథకం కింద రూ.2,500 ఇస్తామని చెప్పి ఇవ్వలేదని, 33 నెలలకు రూ.82,500 బకాయి ఉన్నారని, దివ్యాంగులకు రూ.6,000 ఇస్తామని హామీ ఇచ్చి రూ.66,000 బకాయి ఉన్నారని అన్నారు. ఆడపిల్లలకు ఉచిత స్కూటీలు ఇస్తామని ఇచ్చిన హామీని కూడా నెరవేర్చలేదని పేర్కొన్నారు. విద్యార్థులకు రూ.12 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తోందని, దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే ప్రభుత్వం స్పందించి విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా నేరుగా రైతుల ఖాతాల్లో లక్ష కోట్ల రూపాయలు జమ చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని, కేసీఆర్ పదేళ్ల పాలనలో రైతే రాజుగా ఉన్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ రైతుబంధు, రైతుబీమా, రైతు కూలీల విషయం, పంట కొనుగోళ్లు, ఎరువుల విషయంలో తీవ్రంగా మోసం చేసిందని ఆరోపించారు.

## ఇల్లందులో బిఆర్ఎస్ పార్టీ

### విద్యార్థి యువ పోరుబాట భారీ ర్యాలీ, ప్రదర్శన.

అక్షర కలం ఇల్లందు ప్రతినిధి:-

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిశానిర్దేశం మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో చేసిన వైఫల్యాలను, యువతకు ఇచ్చిన 420 హామీల అమలులో జరిగిన మోసాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఇల్లందు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ , బిఆర్ఎస్ పార్టీ ఫౌండర్ మెంబర్ దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో "విద్యార్థి, యువ పోరుబాట" కార్యక్రమాన్నిశనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



భాగంగా శనివారం ఇల్లందు నియోజకవర్గం ఇల్లందు పట్టణంలో ప్రధాన రహదారి వరకు విద్యార్థిని విద్యార్థులు, నిరుద్యోగ యువకులు, బీఆర్ఎస్ నాయకులు, మహిళలు, పార్టీ కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లందు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్లు మాట్లాడుతూ, విద్యార్థులు, యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే అమలు చేయాలని, జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని, యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మహబూబాద్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఆంగోత్ బిందు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, విద్యార్థిని విద్యార్థులు యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీఇంబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

మందమర్రి, సెప్టెంబర్ 05 అక్షర కలం:

రాష్టంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీఇంబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ మండల అధ్యక్షులు మేడి రాజు డిమాండ్ చేశారు. శనివారం మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మేడి రాజు మాట్లాడుతూ, రాష్టంలో సుమారు 30 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన దాదాపు 14 వేల కోట్ల రూపాయలు ఫీజు రీఇంబర్స్‌మెంట్ ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఫీజులు చెల్లించకపోవడం కారణంగా ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు కళాశాలల్లో తమ చదువులను కొనసాగించలేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. యాజమాన్యాలు ఒత్తిడి చేస్తుండటంతో విద్యార్థులు సర్టిఫికెట్లు తీసుకోలేక, పైచదువులకు వెళ్లలేక తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారని, కొందరు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మొత్తంగా ఈ సంక్షోభం ఒక కోటి కుటుంబాలపై నేరుగా దుష్ప్రభావం చూపుతుందని, అందువల్ల ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీఇంబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేసి, విద్యార్థులు ఎటువంటి ఆటంకం




లేకుండా విద్యను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అపరాధ రుసుము చెల్లించే ఫీజులతో నిమిత్తం లేకుండా విద్యార్థుల సర్టిఫికెట్లను కాలేజీ యాజమాన్యాలు ఇచ్చే విధంగా వెంటనే చర్యలు తీసుకుంటూ జీవో ని విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు నందిపాటి రాజు, ఎం వెంకటేష్, సిహెచ్ కుమార్, పొట్ట భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## గురుదక్షిణలో మట్టె రవీందర్ మార్గనిర్ధేశి కవిత

### సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీలో పుస్తకావిష్కరణ

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 05:

హైదరాబాద్ బాచుపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో శనివారం గురుదక్షిణ కవిత సంకలనం ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. యూనివర్శిటీ జర్నలిజం విభాగంలో కీలకంగా, అంజిబాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రచురించిన ఈ సంకలనంలో మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు కవి మట్టె రవీందర్ మార్గనిర్దేశి శీర్షికన రాసిన కవిత ప్రచురితమైంది. తెలుగు విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగం, అంజిబాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రచురించిన ఈ సంకలనాన్ని యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఆచార్య వెల్దండ నిత్యానంద రావు ఆవిష్కరించారు. కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు, ఆత్మీయ అతిథులుగా జర్నలిజం.. రంగస్థల శాఖాధిపతి బీహెచ్ పద్మప్రియ తదితరులు హాజరయ్యారు. పుస్తక సంపాదక వర్గం, జర్నలిజం విభాగం అధ్యాపకులు ఎస్ కళ్యాణ్ దాస్ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా, తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు కవులు పాల్గొన్నారు. ఇటీవలే తీరు తీరు పూలు కవిత సంకలనంలో రవీందర్ రాసిన కవిత ప్రచురితం కాగా, నేడు గురుదక్షిణ సంకలనంలోనూ మార్గనిర్దేశి ముద్రణకు ఎంపిక కావడం పట్ల పలువురు ఆయన్ని అభినందించారు. సెప్టెంబర్ 5వ తేదీ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ పుస్తకం ఆవిష్కరణ జరగడం సంతోషంగా ఉందని, ఇది చదువు నేర్పిన ఉపాధ్యాయుడికి నిజంగా ఇచ్చే గురుదక్షిణ గా వక్తలు ప్రశంసించారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట



# అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు మెస్సీ గుడ్‌బై

ఫుట్‌బాల్ ప్రపంచంలో సంచలన నిర్ణయం చోటుచేసుకుంది. అర్జెంటీనా స్టార్ ఆటగాడు లియోనెల్ మెస్సీ అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు ప్రకటించారు. ఇకపై అర్జెంటీనా జాతీయ జట్టు తరఫున మైదానంలో కనిపించబోనని ఆయన వెల్లడించారు. ప్రపంచకప్ ఫైనల్‌లో స్పెయిన్‌తో ఓటమి ఎదురైన రెండు రోజుల తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నట్లు మెస్సీ తెలిపారు. తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా ఈ విషయాన్ని అభిమానులతో పంచుకున్నారు. జాతీయ జట్టుకు దూరమవ్వాలనే నిర్ణయం ఎంతో బాధాకరంగా ఉందని మెస్సీ పేర్కొన్నారు. చాలా కాలంగా ఆలోచించిన అనంతరం ఈ నిర్ణయానికి వచ్చినట్లు చెప్పారు. ఇన్నేళ్లుగా అర్జెంటీనా జెర్సీ కోసం తన శక్తిమేర పోరాడానని, దేశ ప్రజలను సంతోషపెట్టడం, అర్జెంటీనాగా గర్వపడేలా చేయడం తనకు ఎప్పుడూ ముఖ్యమని వివరించారు. మెస్సీ తన ప్రకటనలో.. ఇది తనను తీవ్రంగా కలచివేసిన నిర్ణయమని, ఇప్పటికీ ఆ బాధ తనలో ఉందని తెలిపారు. ఇటీవలి సంవత్సరాల్లో జట్టుతో కలిసి ఎన్నో విజయాలు సాధించినప్పటికీ, అంతకుముందు కాలంలోనూ జాతీయ జట్టు కోసం పూర్తిస్థాయిలో కష్టపడ్డానని గుర్తుచేసుకున్నారు. తన అంతర్జాతీయ కెరీర్‌లో చివరి దశకు చేరుకున్నానని మెస్సీ అభిప్రాయపడ్డారు. కొన్ని అధ్యాయాలు ముగిసే సమయం వచ్చిందని, వాటిలో జాతీయ జట్టు అధ్యాయం ముగియడం తనకు ఎంతో బాధ కలిగిస్తోందన్నారు. అర్జెంటీనా జట్టులో భాగం కావడాన్ని తాను ఎప్పటికీ ప్రేమిస్తూనే ఉంటానని చెప్పారు. తనవంతుగా ఇవ్వాల్సినదంతా ఇచ్చేశానని, ఇక తన స్థానాన్ని కొత్త తరం ఆటగాళ్లకు ఇవ్వాల్సిన సమయం వచ్చిందని పేర్కొన్నారు. జాతీయ జట్టుకు మద్దతుగా నిలిచిన అభిమానులకు మెస్సీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. 20 ఏళ్లుగా తనపై చూపిన ప్రేమ, మద్దతును ఎప్పటికీ మరచిపోలేనని అన్నారు. ఇకపై స్టేడియం లోపల నుంచి అభిమానుల గొంతులు వినడం మిస్ అవుతానని, అయితే బయట నుంచి అర్జెంటీనా జట్టుకు మద్దతు ఇస్తూ ఉంటానని తెలిపారు. మంచి సమయాల్లోనే కాకుండా, ముఖ్యంగా కష్టకాలంలో జట్టుకు అండగా ఉంటానని చెప్పారు. తన కుటుంబానికి, ఈ ప్రయాణంలో తనతో కలిసి నడిచిన కోచ్‌లు, సహచర ఆటగాళ్లు, అధికారులు, సిబ్బందికి కూడా మెస్సీ ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రయాణం అందమైనదే కాకుండా ఎంతో కఠినమైనదని, అయినప్పటికీ తనకు ఎన్నో మరచిపోలేని జ్ఞాపకాలను అందించిందన్నారు.

# తేలిపోనున్న రోహిత్ భవితవ్యం..

## బీసీసీఐ కీలక సమావేశం

భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) అత్యున్నత స్థాయి సమావేశానికి సిద్ధమైంది. గురువారం ముంబైలోని బీసీసీఐ హెడ్ క్వార్టర్స్‌లో ఈ మీటింగ్ నిర్వహించనుంది. ఈ సమావేశానికి సంబంధించిన ఎజెండాను అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ.. ఐర్లాండ్, ఇంగ్లండ్, శ్రీలంక పర్యటనల్లో భారత జట్టు ప్రదర్శనపై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, బీసీసీఐ సీఓఈ హెడ్ వీవీఎస్ లక్ష్మణ్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌తో పాటు వన్డే, టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ హాజరుకానున్నారు. టీమిండియా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ వర్చువల్‌గా పాల్గొననున్నాడు. సీసీ టీ20 ప్రపంచ కప్ విజయానంతరం.. ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనల్లో భారత్ జట్టు దారుణంగా విఫలమైంది. వరుసగా 6 టీ20 మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించలేకపోయింది. ఈ ఫలితాలపై బీసీసీఐ అప్పట్లోనే ఆందోళన వ్యక్తం చేసింది. ఈ వైఫల్యాలపై ఖచ్చితంగా సమీక్ష చేస్తామని సెక్రటరీ దేవజిత్ సైకియా అప్పట్లోనే మీడియాకు తెలిపారు. కానీ అనివార్య కారణాల వల్ల ఈ సమావేశం ఇప్పటి వరకు జరగలేదు. భారత జట్టు ప్రదర్శనతో పాటు భవిష్యత్తు ప్రణాళికలపై కూడా ఈ సమావేశంలో చర్చించనున్నారు. టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ భవితవ్యంపై బీసీసీఐ, సెలెక్షన్ కమిటీల మధ్య అభిప్రాయ భేదాలు ఉన్నట్లు ప్రచారం జరిగింది. వన్డే ప్రపంచకప్ 2027 వనకు రోహిత్ శర్మ జట్టులో కొనసాగడం కష్టమని వార్తలు వచ్చాయి. రోహిత్ రిటైర్మెంట్ అంటూ కూడా పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. ఈ వార్తలను బీసీసీఐ ఖండించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలోనే రోహిత్ శర్మ భవితవ్యంపై కూడా ఈ సమావేశంలో చర్చించినున్నట్లు తెలుస్తోంది. జట్టులో కొనసాగించాలా? వద్దా? అనేదానిపై బీసీసీఐ, మేనేజ్‌మెంట్ ఏకాభిప్రాయానికి రానుంది. ఈ సమావేశం అనంతరం రోహిత్ భవితవ్యంపై స్పష్టత రానుంది. అప్‌కమింగ్ న్యూజిలాండ్ పర్యటనలో అనుసరించాల్సి వ్యూహాలపై కూడా చర్చ జరగనుంది. అంతేకాకుండా జట్టు వేధిస్తున్న ఆటగాళ్ల గాయాల బెడద గురించి సుదీర్ఘంగా చర్చించనున్నారు. ముఖ్యంగా సీఓఈ హెడ్ వీవీఎస్ లక్ష్మణ్‌ను వివరణ కోరనున్నారు. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలం పొడగింపుతో పాటు, భారత జట్టు నిర్వహణలో వీవీఎస్ లక్ష్మణ్‌కు మరిన్ని కీలక బాధ్యతలు అప్పగించే అంశంపై కూడా చర్చలు జరగవచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. సెప్టెంబర్ 18న బీసీసీఐ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజీఎం) కంటే ముందే ఈ ఉన్నత స్థాయి భేటీ జరుగుతుండటంతో.. ఇక్కడ తీసుకునే నిర్ణయాలు భారత క్రికెట్ భవిష్యత్తును నిర్దేశిస్తాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



# తొలి రౌండ్‌లోనే ముగిసిన జకోవిచ్ ప్రయాణం

తీవ్రమైన ఎండ, తేమ, అనారోగ్యం, శారీరక అలసటతో పోరాడిన జకోవిచ్.. అర్జెంటీనా ఆటగాడు మరియానో ??నవోన్‌తో జరిగిన మారథాన్ ఐదు సెట్ల పోరులో 6-7, 7-5, 6-4, 2-6, 1-6 తేడాతో ఓటమిపాలయ్యాడు. ఆర్థర్ యాష్ స్టేడియంలో మ్యాచ్ ఆరంభం నుంచే జకోవిచ్ శారీరకంగా ఇబ్బంది పడుతూ కనిపించాడు. న్యూయార్క్‌లోని తీవ్ర ఉక్కపోత, తేమ వాతావరణం వల్ల తలపై పదే పదే ఐస్ బ్యాగ్ పెట్టుకున్నాడు. వర్షం కారణంగా స్టేడియం రూఫ్ మూసివేసినప్పుడు ఏసీ ఆన్ చేయాలని సూపర్వైజర్‌ను కూడా కోరాడు. మూడో సెట్ ఆరో గేమ్‌లో పరిస్థితి మరింత విషమించి, జకోవిచ్ కోర్టు వెనుకభాగంలో పలుమార్లు వాంతులు చేసుకున్నాడు. టోర్నమెంట్ ఫిజియో అతనికి మాత్రలు అందించగా, కోర్టు పక్కనుంచి సహాయక బృందం ద్రవాలు అందించింది. తొలి సెట్‌ను టైబ్రేక్‌లో 6-7తో కోల్పోయినప్పటికీ, తీవ్రమైన శారీరక ఇబ్బందుల నడుమ జకోవిచ్ అద్భుతంగా పుంజుకున్నాడు. రెండో సెట్‌ను 7-5తో, మూడో సెట్‌ను 6-4తో గెలుచుకుని విజయానికి కేవలం ఒక్క సెట్ దూరంలో నిలిచాడు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక



# సినిమా

CINEMA




# ఓటిటిలోకి పళ్ల బురుసు

సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్ ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం పళ్ళబురుసు. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మిశ్రమ స్పందనలకు పరిమితమైంది. ఇప్పుడీ సినిమా నెలరోజుల్లోపే సైలెంట్‌గా ఓటీటీలోకి వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. ఉదయ్ చౌహాన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా తెలంగాణ గ్రామీణ కథగా రూపొందింది. కథేంటంటే..: తెలంగాణలోని ఓ పల్లెటూరిలో ఉండే ఒంటరి వృద్ధుడు శంభు (సుధాకర్ రెడ్డి). పంటినొప్పితో ఆస్పత్రికి వెళ్లగా.. డాక్టర్ చికిత్స చేసి, కొన్ని మందులు రాసిస్తుంది. అలాగే పళ్ళ నొప్పి రాకుండా ఉండేందుకు వేపపుల్లతో కాకుండా టూత్ బ్రష్ వాడాలని చెబుతుంది. దీంతో ఆ పళ్ళ బురుసు (టూత్ బ్రష్) కొనిమ్మని తన కొడుకు తిరుపతి (మురళీధర్ గౌడ్)ని అడుగుతాడు. కానీ, ఆ కొడుకు వ్యక్తిగత సమస్యల్లో పడి తన తండ్రి మాటని నిర్లక్ష్యం చేస్తాడు. అది శంభుకి కోపాన్ని తెప్పిస్తుంది.

# మహేంద్రగిరి వారాహి ట్రైలర్ విడుదల

**టాలీవుడ్ నటుడు సుమంత్ హీరోగా, సంతోష్ జాగర్లపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న డివోషనల్ మిస్టరీ థ్రిల్లర్ 'మహేంద్రగిరి వారాహి' ఈ సినిమాకు సంబంధించిన థియేట్రికల్ ట్రైలర్‌ను శుక్రవారం చిత్రబృందం విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ ట్రైలర్ సోషల్ మీడియాలో వ్యూస్‌తో దూసుకుపోతుంది. ఇక రాజశ్యామల ఎంటర్‌టైన్‌మెంట్స్, బ్రిడ్జ్ ఫిలిమ్స్ బ్యానర్లపై లక్ష్మణ్, కలిపు మధు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్ర ట్రైలర్‌ను ప్రముఖ డైరెక్టర్ వెంకీ అట్లూరి ముఖ్య అతిథిగా విచ్చేసి ఆవిష్కరించారు.**

పరమశివుడి ఆజ్ఞతో మహేంద్రగిరిలో కొలువుదీరిన గ్రామదేవత 'వారాహి మాత' నేపథ్యంతో ఈ కథ సాగుతుంది. మహేంద్రగిరి రాజకుటుంబానికి చెందిన వారు గత 150 ఏళ్లుగా అనుమానాస్పద స్థితిలో వరుసగా మరణిస్తుండటం, ఇదంతా అమ్మవారి శాపం వల్లే జరుగుతోందనే నమ్మకం చుట్టూ ఈ ట్రైలర్ ఆద్యంతం ఉత్కంఠను రేకెత్తిస్తోంది. ఆ రహస్యాన్ని ఛేదించేందుకు హీరో సాహసించే తీరు సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రంలో వారాహి మాతగా నటి ఐశ్వర్య రాజేష్ అలరించనుండగా, 'స్టార్ బాయ్' సిద్ధు జొన్నలగడ్డ ఒక కీలక పాత్రలో ట్రైలర్‌లో సర్ ప్రైజ్ ఎంట్రీ ఇచ్చి అంచనాలను అమాంతం పెంచేశారు. వీరితో పాటు మీనాక్షి గోస్వామి, మాళవిక నాయర్, బ్రహ్మానందం, వెన్నెల కిశోర్, రాజీవ్ కనకాల తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్న ఈ సోషియో-ఫాంటసీ థ్రిల్లర్‌ను ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 11, 2026న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. వారాహికి ఎదురెళ్లి ఈ శాపాన్ని తప్పిస్తాను' అంటున్నారు సుమంత్. మహేంద్రగిరి రాజ వంశస్థులకు వారాహి అమ్మవారి శాపం ఎలా తగిలింది? అందుకు కారణం ఏంటి? మరి అన్నట్లుగానే ఆ శాపం ఏంటో కథానాయకుడు కనుగొన్నాడా? శాప విమోచనకు ఏం చేశాడు? అన్నది తెలియాలంటే 'మహేంద్రగిరి వారాహి' చూడాల్సిందే. సుమంత్ హీరోగా దర్శకుడు సంతోశ్ జాగర్లపూడి తెరకెక్కించిన సోషియో ఫాంటసీ చిత్రమిది. ఐశ్వర్య రాజేశ్, మాళవికా నాయర్, తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ మూవీ సెప్టెంబరు 11న విడుదల కానుంది. ఈ సందర్భంగా శుక్రవారం ట్రైలర్ విడుదలైంది. ఆద్యంతం థ్రిల్ పంచేలా మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది.






# తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకునేదే లేదు

## --కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తిని సహదవ్ గౌడ్

**అక్షరకలం వలిగొండ**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేపట్టిన సంక్షేమం అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అసత్యపు ప్రచారాలకు దిగుతున్నారని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తిని సహదేవ్ గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో 10 సంవత్సరాలు అధి కారాన్ని అనుభవించిన మాజీ ఎమ్మెల్యే ప్రజల సమస్యలను పట్టించుకో కుండా, ప్రజలను తప్పుదోవ పట్టించడానికి, నిజాలను అబద్ధాలుగా అబద్దాలను నిజాలుగా చిత్రీకరించి విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు కళ్లువేడి కూడా అభివృద్ధిని చూడలేకపోవడం బిఆర్ఎస్ నాయకుల రాజకీయ అంధత్వానికి నిదర్శనమని మండిపడ్డారు నియోజకవర్గ వ్యాప్తం గా ఎమ్మెల్యే సహకారంతో దాదాపు 1.500 కోట్లతో రోడ్లు, తాగునీరు, సాగునీరు, కాల్వలు, బ్రిడ్జిల నిర్మాణ పనులు వేగవంతంగా సాగుతున్నా యని స్పష్టం చేశారు. అందులో భాగంగా వలిగొండ మండల వ్యాప్తంగా మండల కేంద్రంలో కీర్తిశేషులు కుంభం రమణారెడ్డి సహకారంతో సబ్ స్టేషన్ కు, బస్టాండుకు, హైస్కూల్ కు, పిఎసిఎస్ భవనాలకు, స్థలాలను దాతగా ఇచ్చిన కుంభం



కుటుంబానికి చరిత్ర ఉందని, మాజీ ఎమ్మెల్యే చరిత్ర తెలుసుకోకుండా మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఎద్దేవ చేశారు, అదే స్ఫూర్తితో మండలంలోని ఇంటిగ్రేటెడ్ స్కూలుకు రూ.200 కోట్లు, సంగెం బ్రిడ్జికి రూ 56 కోట్లు, భీమలింగం స్వామి వారి టెంపుల్ అభివృద్ధి కోసం రూ 3 కోట్లు,రాజీవ్ చౌరస్తా నుంచి సీసీ రోడ్డుకు లింగరాజు పల్లి రోడ్డు వరకు రూ 64 లక్షల 80 వేలు, చిత్తాపురం నుండి దుప్పల్లి వరకు బీటీ రోడ్డుకు 1 కోటి 80 లక్షలు, టేకుల సోమవారం నుండి పైల్వాన్ పురం వరకు బీటీ రోడ్డు83 లక్షల 70 వేలు, నాతాళ్ల గూడెం నుండి మెయిన్ రోడ్ వరకు 32 లక్షల 40వేలు, రెడ్ల రేపాక నుండి పైల్వాన్ పురం వరకుబీటీ రోడ్డు కు1 కోటి 18 లక్షల 80వేలు, ప్రొద్దుటూరు నుండి ఎదుర్ల గూడెం స్టేజి బీటీ రోడ్డుకు 1 కోటి 20 లక్షల 50, వేలు, వెంకటాపురం నుండి శ్రీ మత్స్యగిరిగుట్ట దేవస్థానం వరకు రోడ్డుకు 63 లక్షలు, బునియాది గాని కాల్వ మరమ్మతులకు రూ. 240 కోట్లు, ధర్మారెడ్డి పల్లి కాల్వ మరమ్మతులకు రూ.106 కోట్లతో పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు, గత 10 సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ హయాంలో మీరు చేసిన అభివృద్ధి ఎంత, 3 సంవత్సరాల కాలంలో మేము చేసిన అభివృద్ధి ఎంత, మీడియా సాక్షిగా బహిరంగ చర్చకు మేము సిద్ధమని అన్నారు, సోషల్ మీడియా దుష్ప్రచారాలతో వాస్తవాలను దాచలేరని, కాంగ్రెస్ చేసే అభివృద్ధి పనులే బీఆర్ఎస్ కు అంతిమ సమాధానం చెప్తాయని తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, స్థానిక సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చెరుకు శివయ్య గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పోలేపాక జానకిరాములు, మాజీ సర్పంచ్ ఉలిపే మల్లేశం, పిఎసిఎస్ డైరెక్టర్ యేమ్మే మల్లేశం, చిలుగూరి సత్తిరెడ్డి, కాసుల వెంకన్న, పాలకూర్ల వెంకటేశం, నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విఫల పాలనపై నల్గొండలో బీఆర్ఎస్ భారీ విద్యార్థి ర్యాలీ





**అక్షరకలం నల్గొండ**

?కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల విఫల పాలనకు నిరసనగా గురువారం నల్గొండలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ విద్యార్థి ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ నల్గొండ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి నాయకత్వంలో సుమారు 5,000 మంది విద్యార్థులతో ప్రభుత్వ నాగార్జున డిగ్రీ కళాశాల నుంచి గడియారం సెంటర్ వరకు ఈ ప్రదర్శన సాగింది. గడియారం సెంటర్ వద్ద జరిగిన బహిరంగ సభలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, జెడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, గ్రాడ్యుయేట్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ప్రసంగించారు. బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల పేద విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని, ప్రైవేట్ కళాశాలలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో ఉన్నత చదువులకు వెళ్లలేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలిటెక్నిక్ విద్యార్థుల, అధ్యాపకుల అభిప్రాయాలు తీసుకోకుండా జీవో 97 తెచ్చి వారి భవిష్యత్తును అగమ్యగోచరంగా మార్చారని మండిపడ్డారు. తక్షణమే ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, జీవో 97ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి అసెంబ్లీ ముట్టడిస్తామని, లక్ష మందితో భారీ సభ ఏర్పాటు చేసి ప్రభుత్వంపై పోరాడతామని హెచ్చరించారు. ఈ సభలో విద్యార్థులు అనూష, వెన్నెల, సైఫ్ తదితరులు గేయాలు, ప్రసంగాలతో నిరసన తెలపగా, కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, భువనగిరి దేవేందర్ సహా పలువురు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఫారం ఫండ్ నిర్మాణ పనులను పరిశీలించిన డిఆర్డిఓ నాగిరెడ్డి



**అక్షరకలం వలిగొండ**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని పహిల్వాన్ పూర్ గ్రామంలో బద్దం జోష్ణ రెడ్డి వ్యవసాయ భూమిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన ఫారం పాండ్ పనులను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి టి. నాగిరెడ్డిశనివారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఫారం పాండ్ నిర్మాణ పనుల పురోగతి, పనుల నాణ్యత, కూలీలకు కల్పిస్తున్న ఉపాధి తదితర అంశాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల్లో పాల్గొంటున్న కూలీలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, పనికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫారం పాండ్ నిర్మాణం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకోవడంతో పాటు భూగర్భ జలాల అభివృద్ధికి, వ్యవసాయానికి నీటి లభ్యత పెంపునకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. చేపట్టిన పనుల పురోగతి, నాణ్యత పట్ల జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి టి. నాగిరెడ్డి,సంతృప్తి వ్యక్తం చేశారు. పనులను నిర్దేశిత ప్రమాణాల ప్రకారం నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో పరశురాములు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ విక్రమ్, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాసు, ఫీల్డ్ అసిస్టెంట్ విజయ, గ్రామ పంచాయతీ పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా వంగరి రఘు

**అక్షరకలం చౌటుప్పల్**

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం వివేకానంద యువ కేంద్ర గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా వంగరి రఘు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.యువ కేంద్ర అధ్యక్షులు రాపర్తి వెంకటేష్ గౌడ్,కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ ఎన్నిక జరిగింది. అధ్యక్షులు, వంగరి రఘు,ఉపాధ్యక్షులు గొల్లూరి యాదయ్య సాగర్,ప్రధాన కార్యదర్శి సురపల్లి వెంకటేశం,కోశాధికారి రాపర్తి కరుణాకర్ గౌడ్,సభ్యులు,రాపర్తి రమేష్ గౌడ్,పాలకూర్ల వెంకటేష్ గౌడ్,వీరమల్ల జంగయ్య గౌడ్,సురేపల్లి శివాజీ,విడం సాయి కిషోర్,నెర్లకంటి నాగరాజు,సింగం భాస్కర్,మొగుదాల వెంకటేష్ గౌడ్,మద్ది సంజీవ,పాలకూర్ల శివ,కోగూరి శ్రవణ్ కుమార్,గొల్లూరు సాయి,అచ్చిని ప్రవీణ్,దూసరి వెంకటేష్ గౌడ్,అచ్చిని రవి,సింగం కృష్ణ,తదితరులు,ఉన్నారు.



## దేవరకొండలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహా నిరసన

**అక్షరకలం దేవరకొండ**

?కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1,000 రోజులు పూర్తయినా విద్యార్థులు, నిరుద్యోగుల హామీలను నెరవేర్చలేదని ఆరోపిస్తూ దేవరకొండలో మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు శనివారం భారీ ర్యాలీ, మహాధర్నా నిర్వహించారు. బకాయి పడ్డ రూ.8,832 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులను వెంటనే విడుదల చేయాలి. జాబ్‌లెస్ క్యాలెండర్' కాకుండా సమగ్ర జాబ్ క్యాలెండర్ అమలు చేయాలి. ? పాలిటెక్నిక్ విద్యార్థులకు ఇబ్బందిగా మారిన జీఓ నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలి. ? నిరుద్యోగ భృతి (రూ.4,000) సహా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, పల్లా ప్రవీణ్ రెడ్డి, టీవీఎన్ రెడ్డి, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, ఇస్లావత్ అభిషేక్, పాత్లవత్ లక్ష్మణ్, ప్రజాప్రతినిధులు మరియు నాయకులు భారీ సంఖ్యలో



## నిరుద్యోగ భృతి.. ఫీజు రియాంబర్స్మెంట్ చెల్లించాలి

**తుంగతుర్తి సెప్టెంబర్ 5 (అక్షర కలం)**

కాంగ్రెస్ ప్రభుత్వ1000రోజుల దగా పాలన పై ఎతీం సమరభేరి కార్యక్రమం లో భాగంగా తుంగతుర్తి ప్రభుత్వంకాలేజీ విద్యార్థులతో కలిసి నాలుగవరోజు నిరసన



కార్యక్రమం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం ఎన్నికల ముందు కళాశాల విద్యార్థినులకు స్కూటీలు, 5లక్షలు విద్యా భరోసాకార్డు , ఇంటర్ కళాశాలల్లో మధ్యాహ్నభోజనం ఏర్పాటు చేస్తామని. పాఠ్య పుస్తకాలు సకాలంలో అందిస్తామని చెప్పి ఇప్పటివరకు ఏ ఒక్కటి అమలు చేయలేదని అన్నారు. నిరుద్యోగ యువతకు సంవత్సరానికి రెండులక్షల ఉద్యోగాలిస్తామని. 4000నిరుద్యోగ భ్రతి ఇస్తామని. ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మాయమాటలు చెప్పి ఓట్లు దండుకొని మోసం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లానాయకులు గుండగాని రాములుగౌడ్, పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్, మండలానాయకులు గోపగాని రమేష్ ,గోపగాని వెంకన్న, ఉప్పుల నాగమల్లు, తడకమళ్ల రవి,మట్టిపెలివెంకట్, బొజ్జ సాయికిరణ్, బొంకూరి శ్రీను, శ్యామసుందర్ ,నల్లబెల్లి వెంకటేష్. ఆకారపు రమేష్ ,బొంకూరి మధు. విద్యార్థి నాయకులు గుడిపాటి పండు.. మహేష్, విద్యార్థినులు. విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో సంక్షేమ పథకాలు

### డిసిసి అధ్యక్షులు గుడిపాటి నరసయ్య

**తుంగతుర్తి సెప్టెంబర్ 5 (అక్షర కలం)**

తుంగతుర్తి;కాంగ్రెస్ పాలనలోనే పేదలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య అన్నారు. శనివారం వెలుగు పల్లి లో లబ్ధిదారులకు స్మార్ట్




కార్డులు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడాడు. గత ప్రభుత్వం రేషన్ కార్డు లేకుండా పేద ప్రజలను అనేక సంక్షేమ పథకాలకు దూరం చేసిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే లక్షలాది మందికి నూతనంగా రేషన్ కార్డులను అందజేసిందని అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకం ఏదైనా రేషన్ కార్డుతో ముడిపడి ఉండడంతో గతంలో అర్హులు ఎంతోమంది సంక్షేమ పథకాలకు దూరమయ్యారని ప్రస్తుతం ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆయన అన్నారు. గడిచిన రెండేళ్లలో వెలుగు పల్లిలో కోటి రూపాయల సిసి రహదారులు 60 లక్షలతో వివిధ భవనాలు నిర్మాణ దశలో ఉన్నాయని అన్నారు త్వరలో జాతీయ రహదారి నుండి బస్టాండ్ వరకు రోడ్డు విస్తరణ కూడా చేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పసునూరి సాయికుమార్ వార్డు సభ్యుడు శ్రీను కాంగ్రెస్ నాయకులు కన్నారెడ్డి రాజుల వెంకన్న నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మెయిన్.రోడ్డుపై గుంతలను పూడ్చిన తుంగతుర్తి మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి.

**తుంగతుర్తి సెప్టెంబర్ 5 (అక్షరకలం)**

తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోనిసూర్యాపేట - దంతాలపల్లి ప్రధాన రహదారిలో నేమ్మికల్ గ్రామం నుండి నూతనకల్ వరకు రోడ్డుపై ఉన్న గుంతలను ఆర్ అండ్ బి.అధికారుల సూచన మేరకు సొంత ఖర్చుల తో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి గుంతలను పూడ్చారు. వారు మాట్లాడుతూ నూతనకల్



మండల మరియు చుట్టూ ప్రక్కన మండలాల ప్రజల సౌకర్యార్థం, ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా రోడ్డు ప్రమాదాలు నివారించడానికి సొంత ఖర్చులతో గుంతలను కాంక్రీటు తో పూడ్చడం జరిగిందన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు భూరెడ్డి సంజీవరెడ్డి,పగిళ్ల అశోక్ రెడ్డి ,పసుల అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నకిరేకల్ అభివృద్ధిపై చిరుమర్తి లింగయ్య సూటి ప్రశ్నలు

**నార్కట్‌పల్లి , సెప్టెంబర్ 5 (అక్షర కలం)**



నల్గొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు చిరుమర్తి లింగయ్య ప్రశ్నించారు. నార్కట్‌పల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నకిరేకల్ 100 పడకల ఆసుపత్రిని గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మంజూరు చేసి, దాదాపు 80 శాతం పనులు పూర్తిచేశామని తెలిపారు. మిగిలిన పనులను పూర్తి చేసి ఆసుపత్రిని ప్రారంభిస్తున్నప్పటికీ, పూర్తిస్థాయి వైద్య సేవలు, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, మందులు, పరికరాలు ఎప్పటి నుంచి అందుబాటులోకి తెస్తారో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఉదయ సముద్రం, అయిటిపాముల లిఫ్ట్, సెంట్రల్ లైటింగ్ డివైడర్లు, నకిరేకల్ డిగ్రీ కళాశాల, సమీకృత మార్కెట్లు, రామన్నపేట ఏరియా ఆసుపత్రి తదితర గత ప్రభుత్వ హయాంలో మంజూరైన అభివృద్ధి పనులను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నకిరేకల్ నియోజకవర్గానికి కొత్తగా మంజూరు చేసిన అభివృద్ధి పనులు, నిధుల వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన పనులకు కొత్త రంగులు వేసి తమ ప్రభుత్వం సాధించినట్లుగా ప్రచారం చేయకుండా వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని అన్నారు. ముఖ్యమంత్రి హోదాలో నకిరేకల్‌కు వస్తున్న రేవంత్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్నామని, వ్యక్తిగత విమర్శలకు తావివ్వకుండా అభివృద్ధి, ప్రజా సమస్యలపై మాట్లాడితే ప్రజలు స్వాగతిస్తారని చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు.

## ఫ్లెక్సీల తొలగింపుపై బీజేపీ ఫైర్ : కమిషనర్‌కు వినతిపత్రం

**చిట్యాల , సెప్టెంబర్ 5 ( అక్షర కలం)**

నల్గొండ జిల్లా చిట్యాల పట్టణ కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను మున్సిపల్ అధికారులు, సిబ్బంది తొలగించడంపై బీజేపీ పట్టణ శాఖ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడాన్ని తాము వ్యతిరేకించడం లేదని, అయితే పోలీస్ ప్రహరీ గోడకు ఆనుకొని ఉన్న కేవలం బీజేపీకి సంబంధించిన ఫ్లెక్సీలను మాత్రమే తొలగించి, అధికార కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఫ్లెక్సీలను అలాగే ఉంచడం దుర్మార్గమైన చర్య అని ఆరోపించారు. ఈ విషయంపై వెంటనే సమగ్ర విచారణ జరిపి, బీజేపీ ఫ్లెక్సీలను తొలగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్‌కు బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం అన్ని6 రాజకీయ పార్టీల పట్ల అధికారులు సమానంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతమైతే బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని నాయకులు హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో అన్ని రాజకీయ పార్టీలకు సమాన అవకాశాలు కల్పించేలా అధికారులు వ్యవహరించాలని వారు కోరారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# దేవరకొండ ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ ఘన ప్రారంభం

## --జర్నలిస్టుల ఐక్యతతోనే సమస్యల పరిష్కారం
## -- మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

అక్షరకలం దేవరకొండ



దేవరకొండ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన "దేవరకొండ ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్" నూతన కార్యాలయాన్ని శనివారం నాడు మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం స్థానిక జర్నలిస్టులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో కోలాహలంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ మాట్లాడుతూ... సమాజంలో పత్రికారంగం వహిస్తున్న పాత్ర అత్యంత కీలకమైందని కొనియాడారు. విలేకరులందరూ ఐక్యమత్యంతో మెలుగుతూ తమ సమస్యలు, హక్కుల సాధనకై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమాజ హితాన్ని కాంక్షిస్తూ, ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చే మంచి వార్తలను, కథనాలను అందించాలని విలేకరులకు సూచించారు. అనంతరం ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడు జె. లింగం, ప్రధాన కార్యదర్శి పి. సైదులు ప్రసంగించారు. క్షేత్రస్థాయిలో విలేకరులు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలను అధిగమించడానికి, వారి సంక్షేమం కోసం ఒక వేదికగా ఉండేందుకే ఈ ప్రెస్ క్లబ్‌ను ఏర్పాటు చేసినట్లు స్పష్టం చేశారు. జర్నలిస్టులందరినీ ఒకే తాటిపైకి తెచ్చి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు, టి యు డబ్ల్యు జె 143 డివిజన్ అధ్యక్షులు కొమ్మినేని ఆంజనేయులు, ఉపాధ్యక్షులు ముసుని అంజన్, కోశాధికారి సముద్రాల వేణు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు భానుచందర్,ప్రెస్ క్లబ్ సభ్యులు చంద్రమౌళి, బాలు, మహేష్, వెంకట రమణ, మల్లేష్ స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిట్యాల శ్రీపిఎంశ్రీ పాఠశాలలో ఎన్నికల సందడి.



చిట్యాల, సెప్టెంబర్ 5 (అక్షర కలం)

నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల నాయకత్వ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. ప్రస్తుత విద్యా సంవత్సరానికి గాను హెడ్ బాయ్, హెడ్ గర్ల్ పదవులకు బ్యాలెట్ పద్ధతిలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల బరిలో నిలిచిన విద్యార్థి అభ్యర్థులు తమకు ఓటు వేసి గెలిపించాలని తోటి విద్యార్థులను కోరుతూ ప్రచారం నిర్వహించారు. అభ్యర్థులు విద్యార్థి ఓటర్లను ఆకట్టుకునేలా తమకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేసిన తీరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. సుశీల పర్యవేక్షణలో జరిగిన ఎన్నికల్లో హెడ్ బాయ్‌గా ఎస్. రమేష్, హెడ్ గర్ల్‌గా ఎన్. ప్రసన్న ఎన్నికయ్యారు. అనంతరం నూతనంగా ఎన్నికైన విద్యార్థి నాయకులను ఉపాధ్యాయులు అభినందించారు. నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ ఎన్నికల ద్వారా విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం పెంపొందుతుందని ఉపాధ్యాయులు తెలిపారు.

# నకిరేకల్ వేదికగా ప్రగతి ప్రస్థానం

## --రూ. 344.92 కోట్లతో రేవంత్ రెడ్డి అభివృద్ధి పండగ
## --వైద్యం, విద్యారంగాల్లో సరికొత్త విప్లవం

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం






నల్గొండ జిల్లా నకిరేకల్ లోని రాజీవ్ గాంధీ మినీ స్టేడియంలో శనివారం నిర్వహించిన 'ప్రజా వికాస సభ' వేదికగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రూ. 344.92 కోట్ల విలువైన పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. 32 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 100 పడకల ఆసుపత్రి ని ప్రారంభించారు. అదేవిధంగా 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన. 45.6 కోట్ల రూపాయల వ్యయంతో నకిరేకల్ – గురజాల రోడ్డు నుండి భైరవుని బండ వరకు, భైరవుని బండ నుండి అమ్మనబోలు రోడ్డు, మరియు అమ్మనబోలు నుండి రామంజపురం రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన. 20 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సమీకృత మండల కార్యాలయాల సముదాయానికి శంకుస్థాపన. 9.85 కోట్ల రూపాయల వ్యయంతో నకిరేకల్ మున్సిపాలిటీలో నిర్మించనున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ కు శంకుస్థాపన. కోటి 10 లక్షల రూపాయల వ్యయంతో నకిరేకల్ మున్సిపాలిటీలో నిర్మించనున్న ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన. 2.74 కోట్ల రూపాయల వ్యయంతో కేతేపల్లి మండలం, గుడిపల్లి లో నిర్మించిన 33/11 కెవి సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవం. 3.63 కోట్ల రూపాయల వ్యయంతో యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, మునిపాములలో నిర్మించనున్న 33/11 కెవి సబ్ స్టేషన్ కు శంకుస్థాపన. 17.5 కోట్ల రూపాయల వ్యయంతో నకిరేకల్ మున్సిపాలిటీలో పాత ఎన్ హెచ్ -9 రహదారి విస్తరణ, పటిష్టపరిచే పనులు. 6.25 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నకిరేకల్ మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన. 6.25 కోట్ల రూపాయల వ్యయంతో చిట్యాల లో నిర్మించనున్న చిట్యాల మున్సిపాలిటీ కార్యాలయ భవనానికి శంకుస్థాపన. మొత్తం 344 కోట్ల 92 లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసారు. ఈ అభివృద్ధి పనుల వల్ల నకిరేకల్ నియోజకవర్గంలో వైద్యం, విద్య, మౌలిక వసతులు, విద్యుత్ రంగాలలో విప్లవాత్మకమైన మార్పులు రానున్నాయి.

# తుంగతుర్తి ఎక్సైజ్ స్టేషన్‌లో నూతన సీఐ, ఎస్సై బాధ్యతలు స్వీకరణ

తుంగతుర్తి సెప్టెంబర్ 5 ( అక్షర కలం)



తుంగతుర్తి ఎక్సైజ్ స్టేషన్‌లో పనిచేస్తున్న అధికారులు బదిలీ అయ్యారు. స్టేషన్ సీఐగా విధులు నిర్వహించిన శ్రీమతి రజిత గండిపేట ఎక్సైజ్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. ఎస్సై శ్రీ మూర్తి వనపర్తి స్టేషన్‌కు, శ్రీ జయప్రకాష్ వికారాబాద్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. వారి స్థానంలో తుంగతుర్తి ఎక్సైజ్ స్టేషన్ నూతన సీఐగా శ్రీ జగన్మోహన్‌రెడ్డి, ఎస్సైగా శ్రీమతి శిరీష బదిలీపై వచ్చారు. నూతన అధికారులు త్వరలో బాధ్యతలు స్వీకరించి ఎక్సైజ్ శాఖ పరిధిలోని కార్యకలాపాలను పర్యవేక్షించనున్నారు.

# జామి ప్రసాదరావు కు నేషనల్ ఎడ్యుకేషన్ శిరోమణి అవార్డు

మందమర్రి, సెప్టెంబర్ 05 అక్షర కలం:



స్వదేశ్ సంస్థాన్ ఇండియా అయోధ్య వారి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో నేషనల్ ఎడ్యుకేషన్ శిరోమణి అవార్డు ను పట్టణంలోని సింగరేణి కాలరీస్ (ఎయిడెడ్) ఉన్నత పాఠశాల సీనియర్ హిందీ పండితులుగా సేవలందిస్తున్న విద్యాసాగర్ జామి ప్రసాదరావు అందుకున్నారు. విద్యారంగంలో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ అవార్డు అందుకోవడం పట్ల పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేసి జామి ప్రసాదరావును అభినందించారు. విద్యారంగంలో ఆయన చేస్తున్న సేవలకు ఈ పురస్కారం మరింత గుర్తింపును తీసుకువచ్చిందని పలువురు తెలిపారు. భవిష్యత్తులోనూ ఆయన మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# కార్పొరేట్ తరహాలో ఏరియా ఆస్పత్రి నిర్మాణం: ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

గత పాలకుల నిర్లక్ష్యం, శ్మశానం లాంటి నాటి ఆస్పత్రి దుస్థితి వల్లే ఎనిమిది మంది బాలింతలు ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందని, ఆ ఘోరాన్ని నిరసిస్తూ నాడు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారమే పాత శిథిల భవనాన్ని కూల్చివేసి కార్పొరేట్ హంగులతో సరికొత్త ఆస్పత్రిని నిర్మిస్తున్నామని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఇబ్రహీంపట్నం ఏరియా ఆస్పత్రి నూతన భవన నిర్మాణ పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్ అధికారులు, వైద్యులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించి, నిర్మాణంలో పాటించాల్సిన నాణ్యతా ప్రమాణాలు, వసతుల కల్పనపై పలు కీలక సూచనలు చేశారు. ఆస్పత్రిని ఏరియా ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయడంతో పాటు, గతంలో డిప్యూటేషన్‌పై వెళ్లిన వైద్యులందరినీ సచివాలయ స్థాయిలో సమీక్ష జరిపి తిరిగి రప్పించామని ఎమ్మెల్యే తెలిపారు. దీంతో గతంలో రోజుకు కేవలం యాభై మంది ఓపీ ఉండే చోట, ప్రస్తుతం నిత్యం 500 మందికి పైగా రోగులు చికిత్స కోసం వస్తున్నారని వైద్యులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ప్రస్తుతం తాత్కాలిక భవనంలో రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీసిన ఎమ్మెల్యే, నూతన శాశ్వత భవనాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ ప్రజలు ప్రైవేటు ఆస్పత్రుల చుట్టూ తిరుగుతూ రోజుకు దాదాపు రూ.20 లక్షల వరకు ఖర్చు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేసిన మల్‌రెడ్డి, పేదలకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా వైద్య పరీక్షలు, నాణ్యమైన చికిత్స, ఉచిత మందులు అందించడమే తన ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. కాస్త ఆలస్యమైనా అపోలో, యశోద వంటి కార్పొరేట్ ఆసుపత్రులను తలదన్నే రీతిలో ఇబ్రహీంపట్నం ఏరియా ఆస్పత్రిని తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. పేద ప్రజల వైద్యం కోసం అవసరమైతే మరో 50 మంది వైద్యులను నియమించేందుకు సిద్ధంగా ఉన్నామని, నియోజకవర్గంలో ఎవరికి సుస్తీ చేసినా ధైర్యంగా నేరుగా ప్రభుత్వ దవాఖానాకే వచ్చేలా ప్రజల్లో పూర్తి విశ్వాసం కల్పిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# చౌకధరల దుకాణం డీలర్‌షిప్‌నకు దరఖాస్తుల ఆహ్వానం

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని శంషాబాద్ మండలం, పిల్లోనిగూడ గ్రామంలోని చౌకధరల దుకాణం (నంబర్ 1532027) డీలర్‌షిప్ నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రాజేంద్రనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ (సివిల్ సప్లైస్) ఆదేశాలు, ప్రభుత్వ నిబంధనల మేరకు ఖాళీగా ఉన్న ఈ రేషన్ దుకాణాన్ని ఓసీ (ఓపెన్ కేటగిరీ) కింద భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ డీలర్‌షిప్‌నకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు కనీసం పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, ప్రత్యేక పరిస్థితుల్లో పదో తరగతి అభ్యర్థులు లభించని పక్షంలో ఏడో తరగతి ఉత్తీర్ణులైన వారిని పరిశీలిస్తామని వెల్లడించారు. ఉన్నత విద్యార్హతలు ఉన్నప్పటికీ కనీస విద్యార్హత కలిగిన వారితో సమానంగానే పరిగణిస్తామని స్పష్టం చేశారు. దరఖాస్తు నాటికి అభ్యర్థుల వయస్సు 18 సంవత్సరాలు నిండి ఉండాలని, 40 సంవత్సరాలు దాటకూడదని తెలిపారు. అభ్యర్థి తప్పనిసరిగా సదరు చౌకధరల దుకాణం పరిధిలోని గ్రామ పంచాయతీ నివాసి అయి ఉండాలని, పిల్లోనిగూడ రెవెన్యూ గ్రామం లేదా గ్రామ నివాసితులకు ప్రాధాన్యత ఉంటుందని, ఇతర పంచాయతీలకు చెందిన వారు దరఖాస్తు చేయడానికి అర్హులు కాదని వివరించారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తు ఫారంతో పాటు పోలీసు శాఖ జారీ చేసిన క్యారెక్టర్ సర్టిఫికెట్ (పోలీస్ వెరిఫికేషన్), విద్యార్హత ధ్రువపత్రాలు, కుల మరియు నివాస ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో పాటు మొబైల్ నంబర్‌ను జతచేసి సమర్పించాల్సి ఉంటుంది. పూర్తి చేసిన దరఖాస్తులను 2026 సెప్టెంబర్ 15వ తేదీ సాయంత్రం 5:00 గంటలలోగా అత్తాపూర్‌లోని రాజేంద్రనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో స్వయంగా అందజేయాలని సూచించారు. అందిన దరఖాస్తుల సంఖ్య ఆధారంగా రాత పరీక్ష, మౌఖిక పరీక్షల ద్వారా ఎంపిక ప్రక్రియ ఉంటుందని, పరీక్షల తేదీ మరియు స్థలాన్ని అర్హులైన అభ్యర్థులకు వ్యక్తిగతంగా సమాచారం అందిస్తామని ఆర్డీవో తెలిపారు.

# మళ్లీ వివాదంలో గాంధీ ఆస్పత్రి

## విధుల్లో అలసత్వంపై డీఎంఈ వేటు.. సిబ్బంది సస్పెన్షన్!

నగరంలోని ప్రముఖ గాంధీ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల పట్ల వైద్య సిబ్బంది నిర్లక్ష్య వైఖరి మరోసారి తీవ్ర దుమారం రేపింది. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి చేరుకుంటున్న బాధితులకు సకాలంలో చికిత్స అందడం లేదంటూ రోగుల బంధువులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తీవ్ర అనారోగ్యంతో వచ్చిన వారిని పట్టించుకునే నాథుడే కరువయ్యాడని, అత్యవసర వైద్యం అందించడంలో సిబ్బంది తీవ్ర జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. వార్డుల్లో సిబ్బంది ఎవరూ అందుబాటులో లేకపోవడంతో నిస్సహాయ స్థితిలో రోగులు, వారి బంధువులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వైరల్ అయ్యాయి. అత్యవసర సేవల విషయంలో సిబ్బంది వ్యవహరిస్తున్న తీరుపై నెట్టింట పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తడంతో ఈ వ్యవహారం ఉన్నతాధికారుల దృష్టికి చేరింది. వైరల్ వీడియోపై వైద్య విద్యా సంచాలకులు (డీఎంఈ) డాక్టర్ వాణి తక్షణమే స్పందించారు. క్షేత్రస్థాయిలో చోటుచేసుకున్న పరిణామాలపై ప్రాథమిక సమాచారం తెప్పించుకున్న అనంతరం, విధుల్లో తీవ్ర అలసత్వం ప్రదర్శించినట్లు గుర్తించిన సిబ్బందిపై వేటు వేశారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక
మెదక్ - సంగారెడ్డి - సిద్దిపేట

# చేతకాని ఆరు గ్యారంటీలతో గద్దెకెక్కి కనీ ప్రజలను మోసం చేసిన రేవంత్ రాజీనామా చేయాలి

## పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం 97 జీవో రద్దు చేయాలని అసెంబ్లీలో పోరాడుతాం

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు

**అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్ 05:**

ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలకు హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని,నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు.



సిద్దిపేట అంబేద్కర్ చౌరస్తాలో నిరుద్యోగ యువత నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థుల చదువులు ఇబ్బందుల్లో పడుతున్నాయని ఆరోపించారు. పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేసే జీవో 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల ఉద్యోగాల హామీ అమలు,జాబ్ క్యాలెండర్,రైతు బీమా, కల్యాణలక్ష్మి,కేసీఆర్ కిట్ వంటి అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీశారు. విద్యార్థులపై కేసులు పెట్టొద్దని పోలీసులను కోరుతూ,వారి భవిష్యత్తు కోసం అసెంబ్లీలో గట్టిగా పోరాడుతానని హరీశ్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఆయా మండలాల కార్యకర్తలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దర్గపల్లి గ్రామంలో స్ ఐ ర్ సర్వే నోటీసులపై విచారణ 100 శాతం పూర్తి



**అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్ 05:**

దర్గపల్లి లో స్ ఐ ర్ సర్వేలో భాగంగా దర్గపల్లి గ్రామంలో కొందరు వ్యక్తులకు అందజేసిన నోటీసులకు సంబంధించి విచారణ, వివరాల పరిశీలన ప్రక్రియను 100 శాతం పూర్తి చేసినట్లు గ్రామ సర్పంచ్ పెంబర్ల శైలజ రమేష్ తెలిపారు. నోటీసుల్లో పేర్లు ఉన్న వ్యక్తుల వివరాలను సంబంధిత అధికారుల సమక్షంలో క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన ఎన్క్వైరీ ప్రక్రియను నిర్వహించినట్లు ఆమె వెల్లడించారు. బి ల్ ఓ స్వరూప, జి పి ఓ రమేష్ తో కలిసి ఈ ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు. దర్గపల్లి గ్రామంలో స్ ఐ ర్ సర్వేకు సంబంధించి నోటీసులు అందుకున్న వ్యక్తుల వివరాల పరిశీలన, విచారణ ప్రక్రియ పూర్తిగా ముగిసిందని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, రెవెన్యూ సిబ్బంది, వార్డు సభ్యులు నరసింహారెడ్డి, గొడుగు ప్రసాద్, కొల్ల నవీన్ రెడ్డి, డీలర్ ఆనంద్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వెయ్యిరోజుల్లో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాం

### సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్

**అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్ 05:**

వెయ్యిరోజులల్లో కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్నీ వర్గాల ప్రజల జీవితాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెలుగులు నింపామని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో ముస్తాబాద్ ఎక్స్ రోడ్డు ఇందిరాగాంధీ గారి విగ్రహం వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజాపాలనపై సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి ప్రజలకు స్వీట్లు పంచి బిఆరెస్ పభుత్వం 10 సంవత్సరాలలో చేసిన మోసాలను వివరిస్తూ బిఆర్ఎస్ దోఖా కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలానాపై నమ్మకం కలిగించరని అన్నారు. కెసిఆర్ చేసిన అప్పులను తీర్చుతు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు అని అలాంటి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శిస్తే బిఆరెస్ పార్టీకి పుట్టగతులు ఉండవు అని అన్నారు. అరచేయి అడ్డుపెట్టిన బిఆరెస్ నాయకులు పొర్లు దండాలు పెట్టినా కాంగ్రెస్ ప్రభుత్వం మరో 20 సంవత్సరాలు అధికారంలో ఉంటుంది అని అన్నారు. లక్షల కోట్లు మింగిన కెసిఆర్ మళ్లీ అధికారంలోకి వస్తుందని బిఆరెస్ పార్టీ



నాయకులు భ్రమ పడుతున్నారని అన్నారు. కెసిఆర్ కుటుంబం మళ్లీ అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్రాన్ని అమ్ముకుంటారు ప్రజలను నట్టేట ముంచుతారు అని ప్రజలు అంత అప్రమత్తంగా ఉండాలి అని అన్నారు. 10 సంవత్సరాలలో బిఆరెస్ చేయని పనులు వెయ్యి రోజుల్లో చేస్తే బిఆరెస్ ఏమ్మెల్యేలు కెటిఆర్ హరిష్ రావు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. బిఆరెస్ పార్టీ ఎక్కడ భూస్థాపితం అవుతుంది అని రాజకీయ ఉనికి కాపాడుకునేందుకే వింత నాటకాలు చేస్తున్నారు అని అన్నారు. సిద్ధిపేట్లో బిఆరెస్ గ్రాఫ్ పడిపోయి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తున్నాదని అన్నారు. ప్రజలకు ఎ ప్రభుత్వం ఏమి చేస్తున్నారు అన్నీ తెలుసు మీ దొంగ డ్రామాలు నమ్మే పరిస్థితి ప్రజలకు లేదు అని అన్నారు. ప్రజలు నమ్మి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ కు అధికారం ఇస్తే కెసిఆర్ కెటిఆర్ హరిష్ రావు లకు మింగుడు పడటం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ముద్దం లక్ష్మి కలిముద్దీన్, గ్యాదరి మధు, వహాబ్,గయాజుద్దీన్, అర్షద్, హుస్సేన్,విజయ్, డానియల్,పవన్, అజ్మత్, మార్క పద్మ,సంతోషి,సనా ఆతిఫ్,ఉమ,దున్నపోతుల నాగరాజ్,తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## మాచనపల్లిలో 10 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల కాపీల పంపిణీ

**జమ్మికుంట, సెప్టెంబర్05 ( అక్షర కలం ) :**

జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీలను 10 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయ్ కుమార్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో అర్హత కలిగిన ప్రతి నిరుపేద కుటుంబానికి



ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి రవీందర్ రావు, వేల్పుల ప్రశాంత్, గుర్రపు సంపత్ రెడ్డి, ముష్కి సదానందం, ఇటుకల సదానందం, వేల్పుల గణేష్, రంజిత్, అన్వేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. కరెంట్ కష్టాలు తెచ్చింది

## 24 గంటల విద్యుత్ సరఫరా 7 గంటలకు చేరింది.రైతుల పరిస్థితి దయనీయంగా మారింది

**అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్ 05:**

కేసీఆర్ చెప్పినట్టే కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోతలతో అన్నదాతలకు ఇబ్బందులు మాచాపూర్ సర్పంచ్ యాట సత్యలక్ష్మి యాదగిరి, ఎఫ్.పి.ఓ చైర్మన్ ఏలేటి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సుంచు ఎల్లం,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో విద్యుత్ సరఫరా పరిస్థితి అధ్వానంగా మారిందని మాచాపూర్ సర్పంచ్ యాట సత్యలక్ష్మి యాదగిరి ఆరోపించారు. గతంలో రైతులకు 24 గంటల పాటు నిరంతర విద్యుత్ సరఫరా అందుతుండగా, ప్రస్తుతం గంటల తరబడి విద్యుత్ కోతలు విధించడంతో వ్యవసాయ రంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. కరెంట్ కష్టాలు తెచ్చింది. 24 గంటల విద్యుత్ సరఫరా 7 గంటలకు చేరిందని విమర్శించారు. విద్యుత్ కోతల కారణంగా రైతులు పొలాలకు



నీరు అందించలేక పంటలను కాపాడుకునేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వస్తోందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించామని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో కష్టాలు తప్పవని అప్పట్లో హెచ్చరించారని, ప్రస్తుతం విద్యుత్ కోతల పరిస్థితిని చూస్తుంటే ఆయన చెప్పిన మాటలు నిజమవుతున్నట్లుగా అనిపిస్తోందని సత్యలక్ష్మి యాదగిరి పేర్కొన్నారు. వాన దేవుడు కరుణ చూపడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం కరెంట్ ఇవ్వడం లేదు. మధ్యలో రైతు నష్టపోతున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు వర్షాభావ పరిస్థితులు, మరోవైపు విద్యుత్ కోతలు రైతులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. పంటలకు కీలకమైన సమయంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోతే రైతులు పెట్టుబడులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. రైతుల పరిస్థితిని ప్రభుత్వం తక్షణమే అర్థం చేసుకుని వ్యవసాయానికి అవసరమైన మేరకు నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని వారు డిమాండ్ చేశారు. కరెంట్ కోతలపై ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకుని రైతుల్లో నెలకొన్న ఆందోళనను తొలగించాలని కోరారు. రైతు సంక్షేమం గురించి గొప్పగా చెప్పడం కాకుండా.. క్షేత్రస్థాయిలో రైతులకు నాణ్యమైన విద్యుత్, సాగునీరు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్నికి సర్పంచ్ యాట సత్యలక్ష్మి యాదగిరి, వెంకట్ రెడ్డిలు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏలేటి రవీందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

# లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి మరియు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్ 05:**




సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం పాలమాకుల గ్రామంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి మరియు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాలకృష్ణుల వేషధారణతో కళకళలాడిన పాఠశాలలో ఉదయం నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. గోపికలు, బాలకృష్ణుల వేషధారణలో విద్యార్థులు పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. పీతాంబరాలు, నెమలి పింఛం కిరీటాలు, పిల్లనగ్రోవితో ముస్తాబైన చిన్నారులు అచ్చం బృందావనం నుండి వచ్చినట్లే కనిపించారు. అనంతరం విద్యార్థులచే శ్రీకృష్ణ లీలలపై సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ వృత్తి గొప్పతనాన్ని తెలియజేస్తూ విద్యార్థులు ప్రసంగాలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కె. వర్గీస్ మాట్లాడుతూ, "విద్యతో పాటు విలువలు, సంస్కృతి నేర్పడమే మా లక్ష్యం. శ్రీకృష్ణుడు చూపిన ధర్మమార్గాన్ని, గురువుల పట్ల గౌరవాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలి" అని అన్నారు. పాఠశాల డైరెక్టర్ పబ్బోజు సత్యం మాట్లాడుతూ, విద్యార్థులసర్వతోముఖాభివృద్ధికి పాఠశాల ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టోజిన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు,పాల్గొన్నారు.

# సిద్దిపేట ప్రజల స్వప్నం -- వంగ రాజేశ్వర్ రెడ్డి

**అక్షర కలం, సిద్దిపేట, సెప్టెంబర్ 05:**

కులమత భేదాలకు అతీతంగా ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న యువ నాయకుడు వంగ రాజేశ్వర్ రెడ్డి, నేడు సిద్దిపేట గడ్డపై తనదైన ముద్ర వేస్తున్నారు. సిద్దిపేట అభివృద్ధి కోసం కొత్త ఆలోచనలు, నూతన ప్రణాళికలతో ప్రజాక్షేత్రంలో ముందుకు సాగుతున్న యువ నాయకుడిగా వంగ రాజేశ్వర్ రెడ్డి ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నారు. కులమత భేదాలు, వర్గ విభేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరినీ సమానంగా గౌరవిస్తూ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ఆయన ముందుకు సాగుతున్నారని యువత, ప్రజలుఅభిప్రాయపడుతున్నారు



ప్రజల కష్టాల్లో నేనున్నానంటూ

ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని, వాటికి పరిష్కార మార్గాలను అన్వేషించడంతో పాటు సిద్దిపేట భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని విద్య, వైద్యం, ఉపాధి, యువత అభివృద్ధి, మౌలిక వసతులు వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలనే ఆలోచనతో రాజేశ్వర్ రెడ్డి పనిచేస్తున్నారు.

విద్య, వైద్యం, ఉపాధిపై ప్రత్యేక దృష్టి

ప్రత్యేకంగా విద్యా రంగంలో నూతన అవకాశాలు, మెరుగైన వైద్య సదుపాయాలు, యువతకుఉపాధి--నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించడంతో సిద్దిపేటను మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలనే లక్ష్యంతో కొత్త ఆలోచనలను ప్రజల ముందుకు తీసుకువస్తున్నారు. పేద విద్యార్థులకు సహాయం, రైతులకు అండగా నిలవడం, నిరుద్యోగ యువతకు మార్గనిర్దేశం చేయడంలో ఆయన ముందుంటున్నారు.

యువతకు ఆదర్శంగా

నాయకత్వం అంటే పదవి కాదు. ప్రజల కష్టాల్లో తోడుగా నిలిచి, వారి భవిష్యత్తుకు బాటలు వేయడం" అనే ఆలోచనతో ముందుకు సాగుతున్న వంగ రాజేశ్వర్ రెడ్డి పై యువతలో ప్రత్యేకమైన ఆసక్తి కనిపిస్తోంది. సోషల్ మీడియా నుండి క్షేత్ర స్థాయి వరకు ఆయనకు మద్దతు రోజురోజుకీ పెరుగుతోంది.

ప్రజల నోట వినిపిస్తున్న మాట

సిద్దిపేటకు కొత్త ఆలోచనలు, కొత్త నాయకత్వం, కొత్త అభివృద్ధి దిశ అవసరమని భావిస్తున్న ప్రజలకు వంగ రాజేశ్వర్ రెడ్డి ఒక ఆశాకిరణంగా కనిపిస్తున్నారు. ఏ గ్రామానికి వెళ్లినా, ఏ వాడలో అడిగినా "మాకు కావాల్సింది ఇలాంటి నాయకుడే" అనే మాట వినిపిస్తోందని ఆయన అనుచరులు చెబుతున్నారు. ప్రజల మధ్య ఉండే నాయకత్వం, ప్రజల కోసం పనిచేసే ఆలోచన, సిద్దిపేట భవిష్యత్తు కోసం నూతన ప్రణాళికలతో అందుకే నేడు సిద్దిపేటలో వంగ రాజేశ్వర్ రెడ్డి పేరు ప్రజల స్వప్నం -- కొత్త సిద్దిపేటకు కొత్త నాయకత్వం అనే నినాదంతో మార్మోగుతోంది.

# విశిష్ట ప్రతిభా పురస్కారం అందుకున్న జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 05:**

రాష్ట్రంలోని కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో విద్యా పరిపాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రతిష్ఠాత్మక ప్రతిభా పురస్కారం--2026 ను అందుకున్నారు. 2026--27 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదు పెంపు లక్ష్య సాధనలో మంచిర్యాల జిల్లా విశిష్ట ప్రతిభ కనబరిచింది. 2025--26లో 43 వేల 72 మంది విద్యార్థులు ఉండగా, 2026--27లో ఈ సంఖ్య 45 వేల 626కు పెరిగి 2 వేల 554 మంది అదనంగా చేరారు. 2024--25తో పోలిస్తే రెండేళ్లలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు 10.34 శాతం పెరిగింది. జిల్లాలోని 282 ప్రభుత్వ పాఠశాలలలో 10 శాతానికి పైగా అదనపు నమోదు సాధించగా, మందమర్రి, నస్పూర్, జైపూర్, హాజీపూర్, భీమారం మండలాలలో 10 శాతానికి పైగా నమోదు పెరిగింది. అలాగే 2026--27లో 4 వేల 346 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలను వీడి ప్రభుత్వ పాఠశాలలలో చేరడం ప్రభుత్వ విద్యపై తల్లిదండ్రులలో పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనంగా నిలిచింది. జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎంఐఎస్, సిసిఓలు, సిఆర్పిల సమన్వయంతో చేపట్టిన కార్యాచరణ, నిరంతర పర్యవేక్షణ, సమష్టితో జిల్లాలో విద్యాభివృద్ధి సాధ్యపడింది. మంచిర్యాల జిల్లాకు రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు లభించింది.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955




# 1000 రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత వైఖరిపై పోరుబాట

## బిఆర్ఎస్ విద్యార్థి, యువజన విభాగాల ఆధ్వర్యంలో భద్రాచలంలో నిరసన కార్యక్రమాలు.

**అక్షర కలం / భద్రాచలం**

అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలైనా ఏఒక్కప్రాథమికహామీనినెరవేర్చకుండా యువత భవిష్యత్తుతో బంతిలాట ఆడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విద్యా విధానాలపై, నిరుద్యోగ వ్యతిరేక నిర్ణయాలపై బిఆర్ఎస్ విద్యార్థి విభాగం (దీ=ాం) మరియు యువజన విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఈరోజు (సెప్టెంబర్ 5) రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ విద్యార్థి, యువజన విభాగాలు డిమాండ్ చేస్తున్న ప్రధానాంశాల విశ్లేషణాత్మక వివరాలు.

జీవో నెంబర్ 79ని తక్షణమే ఉపసంహరించుకోవాలి.

కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 79 విద్యా రంగంలో తీవ్రమైన కుదుపులకు కారణమవుతోంది. నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు ఆశాజనకంగా ఉండాల్సిన ప్రభుత్వ యంత్రాంగం, ఈ జీవో ద్వారా వారి అవకాశాలను దెబ్బతీస్తోంది. జీవో 79 లోని గందరగోళ నియమాలు నిరుద్యోగుల అర్హతలను కాలరాస్తూ, వారి భవిష్యత్తును అంధకారంలోకి నెడుతున్నాయి. విద్యార్థి, నిరుద్యోగ సమాజానికి శాపంగా మారిన జీవో 79ని ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా వెంటనే రద్దు చేయాలి.

**ప్రభుత్వ పాఠశాలల మూసివేత ప్రక్రియను తక్షణమే విరమించాలి.**

విలీనం, రేషనలైజేషన్ అనే నెపంతో రాష్ట్రవ్యాప్తంగా వందలాది ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతోంది. గ్రామీణ, పేద, బహుజన వర్గాల పిల్లలకు ఉచిత నాణ్యమైన విద్యను దూరం చేసే విధంగా పాఠశాలలను మూసివేయడం లేదా దూరప్రాంత పాఠశాలల్లో విలీనం చేయడం అత్యంత దారుణం. పాఠశాలల్లో మౌలిక వసతులు పెంచడం విడిచిపెట్టి, మూసివేత దిశగా అడుగులు వేయడం విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడమే. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోకపోతే ప్రతి పాఠశాల






ముందు ఆందోళన చేపడతాం.

**నిరుద్యోగులకు ఇచ్చిన హామీల అమలు మరియు నోటిఫికేషన్ల విడుదల.**

అధికారంలోకి రాగానే ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేస్తామని, ఉద్యోగం వచ్చేవరకు నెలకు రూ. 4,000 నిరుద్యోగ భృతి అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, నేడు ఆ మాటలన్నింటినీ గాలికి వదిలేసింది. టీఎస్పీఎస్సీ (ఖ్రాాజ)ని ప్రక్షాళన చేస్తామని చెప్పి మరింత గందరగోళంలోకి నెట్టారు. జాబ్ క్యాలెండర్ అమలు లేదు, కొత్త ఉద్యోగ ప్రకటనలు లేవు. గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4, డిఎస్సీ, గురుకుల నియామకాల విషయంలో స్పష్టత లేకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. తక్షణమే అన్ని ఖాళీలను గుర్తించి మెగా నోటిఫికేషన్లు విడుదల చేయాలి.

**విద్యావ్యవస్థలో పేరుకుపోయిన సమస్యల పరిష్కారం.**

గత కొన్ని నెలలుగా విద్యాసంస్థలు, ప్రభుత్వ హాస్టళ్లు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. కళాశాల విద్యార్థులకు అందించాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ నిధులను ప్రభుత్వం నిలిపివేయడంతో లక్షలాది మంది విద్యార్థుల చదువులు అర్ధాంతరంగా ఆగిపోయే పరిస్థితి దాపురించింది. సంక్షేమ వసతి గృహాల్లో (హాస్టళ్లలో) సరైన భోజనం లేక, పురుగుల అన్నం తింటూ, కలుషిత నీరు తాగి విద్యార్థులు రోగాల బారిన పడుతున్నారు. హాస్టళ్లకు మౌలిక వసతులు కల్పించి, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి, విద్యార్థులు మరియు నిరుద్యోగ యువతకు ఇచ్చిన ప్రతి హామీని తక్షణమే నెరవేర్చాలి. లేనిపక్షంలో ఈ నిరసన జ్వాలలను రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గం, గ్రామానికి విస్తరించి, ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు బిఆర్ఎస్ విద్యార్థి, యువజన విభాగాల ఆధ్వర్యంలో పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థి, యువజన నాయకులు కీసరి యువరాజు, కొలిపాక శివ, నాని ఖాదర్, రేపాక రోహిత్, కౌశిక్, మారుతీ, కమల్ తదితరులు ఉన్నారు.

## నిరుద్యోగుల గళమై పోరాడేందుకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించండి.---- డాక్టర్ గడల శ్రీనివాసరావు.

**అక్షర కలం ఇల్లందు ప్రతినిధి :-**

చదువుకున్న వ్యక్తిగా నిరుద్యోగుల అవస్థలను దగ్గర నుండి చూసిన వ్యక్తిగా నిరుద్యోగుల గళ మై పోరాడేందుకు రాబోయే ఉమ్మడి ఖమ్మం వరంగల్ నల్గొండ జిల్లాల నుండి జనసేన పార్టీ తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో నిలబడుతున్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని జనసేన తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ గడల శ్రీనివాసరావు కోరారు. జనసేన పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి శనివారం వచ్చిన తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ గడల శ్రీనివాసరావుకు ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి నాగ స్రవంతి ఆధ్వర్యంలో జన సైనికులు సుభాష్ నగర్ లో స్వాగతం పలికారు. అనంతరం సుభాష్ నగర్ నుండి జె కె కాలనీ ప్రభుత్వాసుపత్రి పాత బస్టాండ్ కొత్త బస్టాండ్ వద్ద ఆగి బాబాసాహెబ్ అంబేద్కర్ కు పూలదండలు వేసి అక్కడి నుండి గోవింద్ సెంటర్ మీదుగా మహబూబాబాద్ సింగరేణి మినీ కమ్యూనిటీ హాల్ లో వరకు జనసేన పార్టీ కార్యకర్తల నినాదాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం జనసేన పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన డాక్టర్ గడల శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వశక్తిగ ఆంధ్రప్రదేశ్ లో జనసేన పార్టీని స్థాపించి కష్టాలను నష్టాలను అవమానాలను భరించి ఓపికతో నిలబడిన జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఎన్నికల్లో నూటికి నూరు శాతం ఎమ్మెల్యేలను గెలిపించుకొని ఆంధ్రప్రదేశ్



రాష్ట్రానికి ఉపముఖ్యమంత్రిగా ఎన్నుకోబడ్డాడని దేశ ప్రధాని నరేంద్ర మోడీ చే దేశంలోకెల్లా అత్యుత్తమ ప్రజానాయకుడు పవన్ కళ్యాణ్ శభాష్ అనిపించుకున్నాడని తెలిపారు. నీతి నిజాయితీ నిబద్ధతతో కూడిన జన సేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఎజెండాను చూసి ఆ పార్టీలో చేరినట్లు డాక్టర్ గడల శ్రీనివాసరావు తెలిపారు. ప్రశ్నించడమే లక్ష్యంగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జవాబు దారితనంగా పరిపాలన అందిస్తున్న పవన్ కళ్యాణ్ తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన అందించిన బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను మోసం చేస్తు బంగారు తెలంగాణ పేరిట పరిపాలన చేసి ప్రజలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ప్రజలు బంగాళాఖాతంలో కలిపారని ఫామ్ హౌస్కే వారిని పరిమితం చేశారని డాక్టర్ గడల అన్నారు. నేడు 33 నెలలుగా పరిపాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తూ ఆరు గ్యారెంటీలను 420 హామీలను ప్రజలకు అసెంబ్లీ ఎన్నికలలో హామీ ఇచ్చి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను వంచన చేసి పరిపాలిస్తున్నారని ఇదంతా 12 సంవత్సరాలుగా చూసిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు న్యాయం చేసేందుకు పాలకులను ప్రశ్నించేందుకు జూన్ 2 నుండి తెలంగాణ రాష్ట్రంలో జరిగే ప్రతి ఎన్నికలలో పాల్గొని ప్రజలకు జవాబు దారి తనంగా ఉండేందుకు తెలంగాణ రాష్ట్రంలో ప్రజల కోరిక మేరకు జనసేన పార్టీని ప్రారంభించినట్లు ఆయన డాక్టర్ గడల శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గ్రామ క్షేత్రస్థాయి నుండి జిల్లా వరకు జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానన్నారు. 2014 నుండి జనసేన పార్టీలో పనిచేసిన వారందరికీ, గతంలో జనసేన పార్టీ నుండి ఎన్నికలలో పోటీ చేసి జనసేన పార్టీ గుర్తింపును తీసుకొచ్చిన వారికి రాబోయే స్థానిక ఎన్నికలలో ఎంపీటీసీ జడ్పిటిసి మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేసి గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. రేపు పినపాక ఎల్లుండి పాలేరు పర్యటిస్తే మొత్తం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటన పూర్తవుతుందని తెలిపారు. ఈనెల 13న ఖమ్మం జిల్లాలో జనసేన శంఖారావం పేరిట బహిరంగ సభను నిర్వహించిన ఉన్నట్లు రాష్ట్రస్థాయి నాయకత్వంతో పాటు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కూడా హాజరయ్యే అవకాశం ఉందన్నారు. ఖమ్మంలో ఈనెల 13న జరిగే జనసేన శంఖారావం బహిరంగ సభకు జనసేన క్రియాశీలక కార్యకర్తలు అభిమానులు అధువ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థిగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తనను నామినేట్ చేసినందుకు ఆయనకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు ఆయన పేర్కొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ట బందోబస్తు

### రౌడీషీటర్లపై నిరంతరం నిఘా

### వీడియో కాన్ఫిరెన్స్ లో పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**

రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు, గణేష్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులను ఆదేశించారు. శనివారం పోలీస్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫిరెన్స్ లో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..గణేష్ ఉత్సవాల సందర్భంగా గణేష్ మండపాల నిర్వాహకులతో సమన్వయం చేసుకుని ముందస్తు ప్రణాళిక రూపొందించాలని, ప్రతి మండపం వద్ద భద్రతా చర్యలను పర్యవేక్షించాలని సూచించారు. నిమజ్జన మార్గాలు, నిమజ్జన ప్రదేశాలను ముందుగానే పరిశీలించి ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున రద్దీ ప్రాంతాల్లో తగినంత పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేయాలని సూచించారు. విగ్రహాల ఊరేగింపులో డీజేలు, అధిక శబ్దం, రెచ్చగొట్టే నినాదాలు, మద్యం సేవించి పాల్గొనడం వంటి వాటిపై నిఘా ఉంచాలన్నారు. గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు, ఉత్సవ కమిటీలు, పోలీస్ శాఖకు సహకరించాలని పోలీస్ కమిషనర్ కోరారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. గణేష్ ఉత్సవ కమిటీలు, గణేష్ మండపాల నిర్వాహకులతో వేరువేరుగా సమన్వయ సమావేశాలు నిర్వహించాలని పోలీస్ అధికారులకు సూచించారు. రౌడీషీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న వ్యక్తులపై ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. రౌడీషీటర్ల ప్రస్తుత కార్యకలాపాలు, కదలికలు, వారి పరిచయాలు, వివాదాలకు సంబంధించిన అంశాలపై స్థానిక పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాలని సూచించారు. నేరాలకు పాల్పడే అవకాశం ఉన్న రిని ముందుగానే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పండుగలు, ఉత్సవాలు, ముఖ్యమైన కార్యక్రమాల సందర్భంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, రౌడీషీటర్ల కదలికలను పర్యవేక్షిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వారిని ఉపేక్షించకుండా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.



## శ్రీ చైతన్య స్కూల్ మామిళ్లగూడెం బ్రాంచ్‌లో ఘనంగా టీచర్స్ డే వేడుకలు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



శ్రీ చైతన్య టెక్నో స్కూల్, మామిళ్లగూడెం బ్రాంచ్‌లో టీచర్స్ డే వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. భారతదేశ మాజీ రాష్ట్రపతి, ప్రముఖ విద్యావేత్త డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఉపాధ్యాయుల పట్ల ప్రేమ, గౌరవాన్ని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు, ప్రత్యేక ప్రదర్శనల ద్వారా వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్, హైస్కూల్ కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపల్ నీరజ, ప్రైమరీ కోఆర్డినేటర్ పార్వతి, ప్రీ-ప్రైమరీ కోఆర్డినేటర్ గౌతమి, ప్రైమరీ ఇన్‌చార్జ్ కల్యాణి, ప్రీ-ప్రైమరీ ఇన్‌చార్జ్ గీత, హైస్కూల్ డీన్ సరిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ముగిశాయి.

## ముసాయిదా ఓటరు జాబితా లోని ఓటర్లందరూ తుది జాబితా లో వుండే లక్ష్యంగా చర్యలు... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**1,75,858 మంది ఓటర్లకు ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారుల ద్వారా నోటీసులు**

**ఎస్ఐఆర్ ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ముసాయిదా ఓటర్ల జాబితా లో ఉన్న ఓటర్లందరూ తమ ఓటు హక్కు పొందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. జిల్లా కలెక్టర్, ఇఆర్ఓ లతో కలిసి శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ ప్రక్రియ, నోటీసుల జారీలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముసాయిదా ఓటర్ల జాబితాలో గుర్తించిన అనామలీస్, మ్యాపింగ్ లేని ఓటర్ల వివరాలు, క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ, పరిష్కార ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 17న ఎస్ఐఆర్ ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేసినట్లు, మ్యాపింగ్ లేని, అనామలీస్ ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 10,85,927 మంది ఓటర్లతో ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలైందని, ఇందులో 1,75,858 మంది మ్యాపింగ్ కాని, అనామలీస్ ఓటర్లకు నోటీసులు జారీచేయనుండగా, ఇప్పటివరకు 1,75,841 నోటీసులు జనరేట్ చేసి, 1,32,817 మందికి నోటీసులు అందజేశామన్నారు. నోటీసుల ప్రకారం 14,680 మంది ఓటర్ల హియరింగ్ ప్రక్రియ పూర్తిచేశామన్నారు.



**నోటీసులు అందుకున్న వారు సంబంధిత పత్రాలు సమర్పించాలి**

నోటీసులు అందుకున్న ఓటర్లు తమ పుట్టిన తేదీ ఆధారంగా భారత ఎన్నికల సంఘం సూచించిన పత్రాల్లో సంబంధిత పత్రాలను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. పేర్ల అసంబద్ధత వున్న వారు ధృవీకరణలు సమర్పించకున్న, సంబంధిత బూత్ లెవల్ అధికారులు పంచనామా చేసి ధృవీకరిస్తారన్నారు.

**లిఅర్హులైన కొత్త ఓటర్లు నమోదు చేసుకోవచ్చు**

ప్రస్తుతం కూడా అర్హులైన వారు కొత్త ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. 2026 అక్టోబరు 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు, ఏ శాసనసభ నియోజక వర్గంలోనూ ఓటరుగా నమోదు కాకపోతే ఫారమ్-6 ద్వారా తాజా ఫోటో, వయస్సు ధృవీకరణ పత్రం, డిక్లరేషన్ తదితరాలను జతచేసి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎస్డిసి సదానందం, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, డిటి అన్సారీ, బీ.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి ఎం.రమేష్, బీజేపీ ప్రతినిధి వి.రాజేష్, సిపిఐ(ఎం) ప్రతినిధి డి.తిరుపతి రావు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ.గోపాల రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలపై గళమెత్తిన బిఆర్ఎస్

మేడ్చల్, సెప్టెంబర్ 5 (అక్షరకలం): విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, స్కాలర్షిప్‌లను సకాలంలో అందించాలని, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేసి జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం మేడ్చల్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో విద్యార్థులు, యువత సమస్యలు పరిష్కారం కాలేదని ఆరోపిస్తూ 297, 298 డివిజన్ల బీఆర్ఎస్ నాయకులు, బీఆర్ఎస్వీ నాయకులు విద్యార్థులతో కలిసి నిరసన చేపట్టారు. మేడ్చల్‌లోని జాతీయ రహదారి ఎన్‌హెచ్-44పై అంబేద్కర్ చౌరస్తా నుంచి ఐటీఐ కళాశాల వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ భాస్కర్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు ఆకిటి నవీన్ రెడ్డి, సద్ది సుశాంత్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ అందకపోవడంతో కళాశాలల నుంచి సర్టిఫికెట్లు సకాలంలో పొందలేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని, వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయడంతో పాటు యూత్ డిక్లరేషన్‌లో పేర్కొన్న హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నడికొప్పు నాగరాజు, తుడం గణేష్, సందీప్ గౌడ్ మల్లేష్, శైలేందర్, విష్ణు చారి, కొమరవెల్లి పాండు గుప్తా, ప్రవీణ్ రెడ్డి, సంజీవరావు, బాబు యాదవ్, గొంగోల్ల చంద్రశేఖర్ రెడ్డి, మండల రవి, మహిళా నాయకురాలు చెరువుకొమ్ము పద్మ, లావణ్య, వరలక్ష్మి, బీఆర్ఎస్వీ నాయకులు రఘు, శ్రీనాథ్, చంటి, అబ్రహం, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్ - వనపర్తి - నారాయణపేట
నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల

# విద్యార్థులు, యువత హామీల అమలుపై బీఆర్ఎస్ నిరసన




గద్వాల టౌన్ అక్షర కలం

విద్యార్థులు, యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం గద్వాల జిల్లా కేంద్రంలో భారీ నిరసన ర్యాలీ, ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో కృష్ణవేణి చౌక్ నుంచి వైఎస్సార్ చౌక్ వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డా. ఆంజనేయ గౌడ్, బాసు హనుమంతు నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్. కేశవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులు, యువతకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో రెండు లక్షల ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చి నిరుద్యోగులను నిరాశకు గురిచేశారని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో పేద విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విదేశీ విద్యానిధి, స్కాలర్‌షిప్‌లపై ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యారంగానికి ప్రాధాన్యం ఇచ్చామని, గురుకులాల ఏర్పాటు, ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌ల ద్వారా విద్యార్థులను ప్రోత్సహించామని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యార్థులు, యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, మాజీ జడ్పీటీసీలు బాసు శ్యామల, పద్మ వెంకటేశ్వరరెడ్డి, పలువురు కౌన్సిలర్లు, సర్పంచులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల నాయకులు, పాల్గొన్నారు.

# సరితమ్మ జన్మదినం సందర్భంగా హ్యాట్రిక్ రక్తదాన శిబిరం



జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి

సేవే లక్ష్యం.. రక్తదానమే ప్రాణదానం గద్వాల తెలంగాణ రాష్ట్ర షీప్స్ అండ్ గోట్స్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ శ్రీమతి సరిత తిరుపతయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని సరిత తిరుపతయ్య సేవా దళం (ఎస్ఆర్‌టీపీ) ఆధ్వర్యంలో, గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి రక్తనిధి కేంద్రం సహకారంతో హ్యాట్రిక్ రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ రక్తదాన శిబిరం సెప్టెంబర్ 6, 2026 ఆదివారం ఉదయం 9 గంటలకు కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంపు కార్యాలయంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఒక్క యూనిట్ రక్తం.. ఒక ప్రాణానికి పునర్జన్మ అనే నినాదంతో నిర్వహిస్తున్న ఈ సేవా కార్యక్రమంలో యువత, అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయాలని నిర్వాహకులు కోరారు. ఆపదలో ఉన్న వారికి రక్తం అందించి వారి ప్రాణాలను కాపాడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, రక్తదానం చేయడం ద్వారా ప్రాణదాతలుగా నిలవాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేయండి.. ప్రాణదాతలుగా నిలవండి.

# చేనేత సహకార సంఘాల్లో జరుగుతున్న అక్రమాలపై పోరాటం చేద్దాం.

నారాయణపేట, సెప్టెంబర్, 05, (అక్షర కలం)

నారాయణపేట పట్టణంలో చేనేత సహకార సంఘాల్లో అక్రమ లావాదేవీలు జరుపుతూ సహకార సంఘాల పెద్దలు ప్రభుత్వ సొమ్మును లూటీ చేస్తున్నారని మరోవైపు కార్మికులను మోసం చెస్తున్నారని చేనేత కార్మిక సంఘం సీనియర్ నాయకులు కెంచి నారాయణ విమర్శించారు. సహకార సంఘాల జరుగుతున్న అక్రమాలపై పోరాటానికి కార్మికులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు . శనివారం రోజు నారాయణపేట పట్టణంలోని బురుడు వాడి వీధిలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు . సెప్టెంబర్ 9న నారాయణపేట జిల్లా కలెక్టరేట్ ముందు చేనేత కార్మికుల మహాధర్నా ఉంటుందని తెలిపారు. కార్మిక హక్కుల కోసం, చేనేత కార్మికుల సంక్షేమం కోసం జరుగుతున్న ఈ ధర్నాలో చేనేత కార్మికుల అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు . బహుజన సమాజ్ వాది పార్టీ నారాయణపేట నియోజకవర్గం అధ్యక్షులు దాసరి అశోక్, సిపిఎం జిల్లా నాయకులు కే కాశప్ప ,నరహరి మాట్లాడుతూ చేనేత కార్మికులకు మగ్గాలను అందించాలని అర్హులైన చేనేత కార్మికులకు సొసైటీలలో సభ్యత్వం కల్పించాలని, ఎన్నో ఏళ్లుగా సొసైటీ అధ్యక్ష కార్యదర్శులుగా కొనసాగుతున్న వారిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. జియో ట్యాగింగ్ ,నేతన్న బీమా యోజన పథకాలలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు . సొసైటీలో జరుగుతున్న అక్రమాలపై చేనేత కార్మికుల సమస్యలపై జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక వినతి పత్రం ఇచ్చిన పట్టించుకోకపోవడం వల్లనే కలెక్టరేట్ ధర్నాకు పూనుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు యాబన్న చౌదరి, వద్ది నారాయణ ,కృథాన్ తిమ్మన్న తులసి,తదితరులు పాల్గొన్నారు



# సీఎం సహాయ నిధి పేదలకు గొప్ప వరం

## 24 మంది లబ్ధిదారులకు రూ. 8.27 లక్షల చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల్ టౌన్ అక్షరకలం:



పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆపద సమయంలో సీఎం సహాయ నిధి అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. శనివారం గద్వాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ వార్డులకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. వివిధ అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతున్న కుటుంబాలకు ఆర్థికంగా కొంత ఊరట కల్పించేందుకు ప్రభుత్వం సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా మొత్తం 24 మంది లబ్ధిదారులకు రూ. 8,27,500 విలువైన చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న వారిలో కురువ కృష్ణయ్యకు రూ. 60 వేలు, అన్వర్ పాషాకు రూ. 60 వేలు, నెమలికంటి నరసింహులుకు రూ. 60 వేలు, కమ్మరి రామకృష్ణకు రూ. 60 వేలు, ఖాజా బీకి రూ. 60 వేలు, ఎరుకల నాగరాజుకు రూ. 58 వేలు, కురువ సరోజమ్మకు రూ. 55 వేలు, వాసీమ బేగంకు రూ. 40,500, బోయ నర్సింహులుకు రూ. 40 వేలు తదితర మొత్తాల్లో చెక్కులు అందజేశారు. అదేవిధంగా బాలయ్యగారి శ్రీనివాసులకు రూ. 34 వేలు, ప్రమీలమ్మకు రూ. 33 వేలు, సి.రవికి రూ. 26 వేలు, సామీ ఉల్లాకు రూ. 25,500, మాదిగ శంతమ్మకు రూ. 24,500, లేట్ టి.వేణు కుటుంబానికి రూ. 24,500, గోవర్ధన్‌కు రూ. 24 వేలు, గజ్జెల సురేష్‌కు రూ. 24 వేలు, ఎండీ హీదాయతుల్లాకు రూ. 21 వేలు, కే. శృతికి రూ. 19,500, బోయ పద్మమ్మకు రూ. 17 వేలు, భాను బీకి రూ. 17 వేలు, పద్మమ్మకు రూ. 17 వేలు, కే. అక్షరకు రూ. 16 వేలు, కురువ గోపాల్‌కు రూ. 11 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సీఎం సహాయ నిధి ద్వారా అందిన ఆర్థిక సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలకు ప్రభుత్వ సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్, జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, కౌన్సిలర్లు నాగులు యాదవ్, రామలింగేశ్వర కాంప్లే, మాజీ కౌన్సిలర్లు శ్రీను ముదిరాజ్, నరహరి శ్రీనివాసులు, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ బోయ వెంకటరాములు, నాయకులు గోవిందు, సాయి శ్యామ్ రెడ్డి, సుదర్శన్, ప్రవీణ్, కురుమన్న, ధర్మనాయుడు, గంట రమేష్, మధు, సంగాల నర్సింహులు, ఇలియాస్, రామాంజనేయులు, రెహమాన్, అన్వర్, షారుక్, నెమలికంటి నర్సింహులు, వీరేష్, రామచందర్, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి కృషి.

## మౌలిక వసతులు, టీచర్ల కొరత లేకుండా చర్యలు. స్ఫూర్తి తరగతులతో వంద శాతం ఉత్తీర్ణతకు అవకాశం. హెల్త్ కార్డులతో విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాధాన్యత. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్. ఉపాధ్యాయ దినోత్సవంలో జిల్లా స్థాయి ఉత్తమ గురువులకు ఘన సన్మానం.

జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి

విద్యాపరంగా వెనుకబడ్డ జోగులాంబ గద్వాల జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఇతర అతిథులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రసంగించారు. ప్రపంచంలో ప్రస్తుతం అనేక రంగాల్లో ఎంతో వేగవంతంగా మార్పులు చోటు చేసుకుంటున్నాయని, ఉపాధ్యాయులు కూడా సాంకేతికతను వినియోగించి విద్యార్థులకు అత్యుత్తమ బోధన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇదివరకు ఫిన్లాండ్ దేశంలో విద్యా వ్యవస్థ అధ్యయనానికి జిల్లా కలెక్టర్ తో పాటు కొంత మంది ఉపాధ్యాయులు అక్కడ పర్యటించడం జరిగిందని గుర్తు చేశారు. స్ఫూర్తి కార్యక్రమంతో జిల్లాలోని పదవ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించడమే కాక మెరుగైన మార్కులు పొందాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించడమే గాక టీచర్ల కొరత లేకుండా తగు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. గట్టు, కేటీ దొడ్డి మండలాల్లో విద్యార్థుల డ్రాప్ అవుట్స్ నివారించడానికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇలాంటి వెనుకబడ్డ ప్రాంతాల్లో గతంలో సాగునీటి వసతులు లేక చాలా కుటుంబాలు ఉపాధి కోసం వలసలు వెళ్లే వారని, ప్రస్తుతం అక్కడ వ్యవసాయం అభివృద్ధి చెందుతున్నప్పటికీ కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలను పనికి పంపించడం తగదని, విద్యతోనే ఉన్నత రంగాల్లో స్థిరపడడానికి అవకాశం ఉంటుందని సూచించారు. జిల్లాలోని మారుమూల గ్రామాల్లో కూడా విద్యార్థులకు బోధించేందుకు చాలామంది ఉపాధ్యాయులు నిబద్ధతతో పని చేస్తున్నారని ప్రశంసించారు. జిల్లాలో నర్సింగ్, మెడికల్ కాలేజీలు ప్రారంభం అయ్యాయని, భవిష్యత్తులో అనేక ఉన్నత విద్యాసంస్థలను కూడా నెలకొల్పి జిల్లాను విద్యారంగంలో శిఖర స్థాయిలో నిలబెట్టేందుకు తన వంతుగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. విద్వత్ గద్వాల ఖ్యాతి నిలబెట్టేందుకు ఉపాధ్యాయులందరూ తోడ్పాటు అందించాలని కోరుతూ ప్రతి గురువుకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణించాలంటే ఆరోగ్యం ఎంతో ప్రధానమని పేర్కొంటూ రెసిడెన్షియల్, కేజీబీవీ, హై స్కూల్, వసతి గృహాల్లో చదువుకునే జిల్లాలోని సుమారు 40,000 మంది విద్యార్థులకు హెల్త్ కార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్డులతో వివిధ పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు అవసరమైన చికిత్సను అందజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులను చదువుతోపాటు నైతిక విలువలు పెంపొందించుకునేలా ఉపాధ్యాయులు తీర్చిదిద్దితే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారన్నారు. మెరుగైన విద్యా బోధనకు ఎఫ్ఎల్ఎన్ ఎక్స్ ఎల్ వంటి కార్యక్రమాలు దోహదపడతాయని, ఏఐ వంటి సాంకేతికతను కూడా ఉపయోగించి బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లాలో ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలల్లో 125 మంది విద్యావలంటీర్లను నియమించామన్నారు. మరుగుదొడ్లు, ప్రహరీలు, ఇతర మరమ్మత్తుల పనులతో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. స్ఫూర్తి పేరుతో జిల్లాలోని ఎస్ఎస్ సి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యారంగానికి సంబంధించి అన్ని అంశాల్లో మెరుగైన పనితీరు కనబరిచి ప్రభుత్వం నిర్దేశించిన వివిధ పారామీటర్స్ లో చెప్పుకోదగ్గ ప్రగతి సాధిస్తే జిల్లా విద్యారంగంలో టాప్ టెన్ స్థానంలో ఉంటుందన్నారు. ఆ దిశగా ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పని చేసి విద్యారంగ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రభుత్వం ప్రీ ప్రైమరీ తరగతులను కూడా ప్రవేశపెట్టడంతో ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు చదువుపరంగా దృఢమైన పునాదులు వేయడం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్ర గొర్రెలు, మేకలు అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ సరిత మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు వినయంతో కూడిన విద్యను, నైతిక విలువలను బోధించాలన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం ప్రతి గురువును గౌరవించుకునే ప్రత్యేక రోజని అభివర్ణించారు. పాఠశాలల్లో కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ ఉపాధ్యాయులు అక్కడ విధులు నిర్వర్తిస్తున్నారని కొనియాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర వాల్మీకి బోయ కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప మాట్లాడుతూ వెనుకబడ్డ గట్టు మండలంలో విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున రిజర్వాయర్లను నిర్మించుకోవడంతో రైతులకు సాగునీటికి ఇబ్బంది లేదని, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు ఆస్కారం ఏర్పడిందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దడంలో ప్రధాన పాత్ర పోషిస్తారని, చదువుతోనే ప్రగతి సాధించవచ్చని ప్రతి ఒక్కరూ తెలుసుకుంటే మెరుగైన సమాజ నిర్మాణానికి కృషి చేసినట్లు అవుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ఇతర అతిథిలతో కలిసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలభవన్ విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం స్ఫూర్తి కార్యక్రమానికి సంబంధించిన లోగోను, పోస్టర్లను అతిథులు ఆవిష్కరించారు. అలాగే హెల్త్ కార్డులను విడుదల చేసి పలువురు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారందరినీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మి, డిఈవో విజయలక్ష్మి, డిఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, నేతలు, పలు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ఆరోగ్యానికి ప్రత్యేకంగా హెల్త్ కార్డులు.

## ప్రతి విద్యార్థి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.

జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి

పాఠశాల స్థాయిలో విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువులో రాణిస్తారని, వ్యాధుల గుర్తింపు, చికిత్స, ఫాలోఅప్‌కు హెల్త్ కార్డులు అందజేయనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు జోగులాంబ గద్వాల జిల్లా విద్య, వైద్య శాఖల సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల ఆరోగ్య సమస్యలను గుర్తించి, అవసరమైన వైద్య సేవలు అందించడంతో పాటు వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించేలా ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా స్టూడెంట్ హెల్త్ ప్రొఫైల్ కార్డులను అందుబాటులోకి తెచ్చామన్నారు. ఈ కార్డులో విద్యార్థి పేరు, పుట్టిన తేదీ, తరగతి, పాఠశాల/హాస్టల్, విద్యార్థి ఐడీ, ఆధార్ వివరాలు, తల్లిదండ్రుల పేరు, మొబైల్ నంబరు, చిరునామా, తదితర వివరాలను నమోదు చేస్తారన్నారు. సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వైద్యాధికారి, ఏఎన్ఎం వివరాలను కూడా పొందుపరుస్తారని పేర్కొన్నారు. దాంతో విద్యార్థికి సంబంధించిన ప్రాథమిక ఆరోగ్య సమాచారం ఒకే కార్డులో అందుబాటులో ఉంటుందని వివరించారు. విద్యార్థులకు నిర్వహించే ఆరోగ్య పరీక్షల వివరాలను తేదీల వారీగా నమోదు చేసుకునేలా కార్డులో ప్రత్యేక పట్టికను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. పరీక్షల్లో గుర్తించిన లక్షణాలు, అందించిన చికిత్స, అవసరమైతే రిఫరల్, ఫాలోఅప్ వివరాలను కార్డులో నమోదు చేస్తారన్నారు. రక్తహీనత, గుండె సంబంధిత సమస్యలు, చర్మ వ్యాధులు, కిడ్నీ సమస్యలు, నరాల సంబంధిత వ్యాధులు, మధుమేహం, మూర్ఛ, పుట్టుకతో వచ్చే ఆరోగ్య సమస్యలను గుర్తించేందుకు వీలుగా ప్రత్యేక అంశాలను కార్డులో చేర్చామన్నారు. విద్యార్థుల్లో దంత సమస్యలను కూడా ప్రారంభ దశలోనే గుర్తించేందుకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామన్నారు. దంత క్షయం, దంతాలపై పేరుకుపోయే మలినాలు, చిగుళ్ల సమస్యలు, దంతాల కదలిక, వంటి సమస్యలను పరిష్కరిస్తారన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలిపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు కూడా ఈ కార్యక్రమంలో ప్రాధాన్యత ఉంటుందన్నారు. సమతుల్య ఆహారం తీసుకోవడం, పండ్లు, కూరగాయలు, పోషకాహారం తీసుకోవడం, అధిక ఉప్పు, చక్కెర, కొవ్వు పదార్థాలను తగ్గించడం వంటి అంశాలను నిపుణులచే తరచూ వివరించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా సరైన పద్ధతిలో చేతులు కడుక్కోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులను నివారించవచ్చనే విషయాలను కూడా విద్యార్థులకు తెలియజేస్తారన్నారు. ఆరోగ్య పాఠశాల కార్యక్రమం ద్వారా విద్యార్థుల శారీరక ఆరోగ్యంతో పాటు ఆరోగ్య విద్య, పోషకాహారం, పాఠశాల ఆరోగ్య సేవలు, మానసిక, సామాజిక సంక్షేమం వంటి అంశాలపై దృష్టి సాధించేలా కృషి చేస్తున్నామన్నారు. చిన్న వయస్సులోనే ఆరోగ్య సమస్యలను గుర్తించి సకాలంలో వైద్యం అందించడం ద్వారా భవిష్యత్తులో తీవ్రమైన సమస్యలను నివారించేందుకు అవకాశం ఉంటుందన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమం ఇతర ప్రాంతాల అధికార యంత్రాంగానికి స్ఫూర్తినిచ్చేలా నిర్వహించడానికి సరైన ప్రణాళికతో ముందుకెళ్తామన్నారు. 'ఆరోగ్యవంతమైన విద్యార్థే.. ఆరోగ్యవంతమైన సమాజానికి పునాది' అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.






# 12న జాతీయ లోక్ అదాలత్

**కరీంనగర్, సెప్టెంబర్05 ( అక్షర కలం ):**

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని కోర్టుల్లో సెప్టెంబర్ 12న శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి యశ్వంత్ సింగ్ తెలిపారు. రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, కుటుంబ వివాదాలు, చెక్కు బౌన్స్, మోటార్ వెహికల్, బ్యాంకు, చిట్‌ఫండ్ కేసులను ఇరుపక్షాల సమ్మతితో పరిష్కరిస్తామని పేర్కొన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, రాజీ పడదగిన కేసుల కోసం సంబంధిత కోర్టును సంప్రదించాలని సూచించారు.

# మున్సిపల్ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ రమణ



**రాయికల్ సెప్టెంబర్ 5 (అక్షర కలం):**

రాయికల్ మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీంధర్ తల్లి లక్ష్మి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ రమణ శనివారం పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.వీరి వెంట నాయకులు కార్తీక్,పురుషోత్తం,తురగ శ్రీధర్ రెడ్డి,కొయ్యేడి మహిపాల్,బత్తిని భూమయ్య,బర్కం మల్లేష్,అనిల్,రాకేష్ నాయక్ ,కడకుంట్ల నరేష్,మహేష్,మంజూర్,సంతోష్,గంగారెడ్డి తదితరులు ఉన్నారు.

# అప్పాజీపల్లిలో ఘనంగా అన్నదాన కార్యక్రమం.....



**కొల్చారం, సెప్టెంబర్ 05(అక్షర కలం)**

మెదక్ జిల్లా కొల్చారం మండలం అప్పాజీపల్లి గ్రామంలో ప్రతి ఏటా నిర్వహించే శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి అన్నదాన కార్యక్రమం ఈ ఏడాది కూడా భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి సన్నిధిలో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమానికి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గ్రామంలోని దాతలు తమకు తోచిన విధంగా విరాళాలు అందించారు. ఒకరు బియ్యం, మరొకరు పూజా సామగ్రి, ఇంకొకరు కూరగాయలు, మరొకరు ప్లేట్లు, ఇలా ప్రతి ఇంటి నుంచి తమవంతు సహకారం అందిస్తూ అన్నదాన కార్యక్రమానికి అండగా నిలిచారు. 'ఒక్కరి కోసం అందరూ.. అందరి కోసం ఒక్కరు' అనే స్ఫూర్తితో గ్రామ ప్రజలంతా ఐక్యంగా ముందుకు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భక్తులు స్వామివారిని ప్రార్థించారు. గ్రామ ప్రజల ఐక్యతకు, భక్తి భావానికి ప్రతీకగా నిలిచిన ఈ అన్నదాన కార్యక్రమం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందంతో పాటు, గ్రామంలోని ఐక్యతను చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గురువులే విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకులు

**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జోగులాంబ గద్వాల్ జిల్లాలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థినులు తమ గురువులకు శుభాకాంక్షలు తెలియజేసి, ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. విద్యార్థుల జీవితాల్లో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, ఆత్మవిశ్వాసం, బాధ్యతాయుతమైన పౌరసత్వాన్ని పెంపొందించడంలో గురువులు కీలక పాత్ర పోషిస్తున్నారని కార్యక్రమంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ఉపాధ్యాయుల పట్ల తమకున్న గౌరవాన్ని వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. గురువుల ఆశీస్సులతో ఉన్నత లక్ష్యాలను సాధించి, కళాశాలకు మంచి పేరు తీసుకువస్తామని విద్యార్థినులు పేర్కొన్నారు.



కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మి, విజయలక్ష్మి, అఖిల, మంజుల, ఫర్జానా, పద్మ, శ్రీనివాస్, మునిస్వామి, భీమ్ రెడ్డి, రాఘవేంద్ర చారి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినులు శర్లి, పుష్పలీల, నందిని, సంజన, అమృతతో పాటు పలువురు విద్యార్థినులు పాల్గొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది. ఉపాధ్యాయుల సేవలను గుర్తుచేసుకుంటూ నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థినుల్లో గురువుల పట్ల మరింత గౌరవభావాన్ని పెంపొందించింది.

# సింగరేణి ఉన్నత పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**మందమర్రి, సెప్టెంబర్ 05 అక్షర కలం:**

పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డివైజియం సిహెచ్ అశోక్, బ్యాంక్ మేనేజర్ సతీష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో, వారిలో జ్ఞానం, క్రమశిక్షణ, నైతిక విలువలను పెంపొందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. ప్రతి వ్యక్తి విజయానికి వెనుక ఒక ఉపాధ్యాయుని మార్గదర్శకత్వం ఉంటుందని, అందుకే ఉపాధ్యాయులు సమాజానికి వెన్నెముక వంటి వారని అన్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయుల గొప్పతనాన్ని, వారి సేవల విలువను వివరించారు. గురువులను గౌరవించడం




ప్రతి విద్యార్థి బాధ్యత అని సూచించారు. రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం సింగరేణి ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు అనుపమ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించినందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో ప్రతిష్ఠాత్మకమైన ఈ అవార్డును తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నందుకు పాఠశాల తరఫున ఆమెను ఘనంగా సన్మానించారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం పాఠశాలకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు గర్వకారణమని తెలిపారు. ఆమె సాధించిన ఈ ఘనత ఇతర ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో వారు అందిస్తున్న సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి పురుషోత్తం, ఉపాధ్యాయులు పోటు తిరుపతి రెడ్డి, వీఆర్వో దయాకర్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్

## రూ.70 వేల కోట్ల భారీ పెట్టుబడితో టీసీఎస్ 'హైపర్ వాల్ట్'

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో అవగాహన ఒప్పందం

## 7 వేల మందికి ఉద్యోగావకాశాలు

## గ్లోబల్ ఏఐ హబ్‌గా తెలంగాణ

తెలంగాణ రాజధాని హైదరాబాద్ మరో అంతర్జాతీయ మైలురాయిని అధిగమించింది. దేశంలోనే అత్యంత భారీ, అత్యాధునిక కృత్రిమ మేధ (ఏఐ) డేటా సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు ప్రముఖ ఐటీ దిగ్గజం టీసీఎస్ అనుబంధ సంస్థ 'హైపర్ వాల్ట్' ముందుకొచ్చింది.దాదాపు రూ.70 వేల కోట్ల భారీ పెట్టుబడితో చేపట్టనున్న ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదిరింది. సచివాలయంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో టీసీఎస్, హైపర్ వాల్ట్ ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం శనివారం సమావేశమై ప్రాజెక్టు వివరాలను అధికారికంగా ఖరారు చేసింది. ఈ మెగా డేటా సెంటర్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 7 వేల మందికి పైగా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. హైదరాబాద్ నగర శివార్లలో 250 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో 1 గిగావాట్




(1,000 మెగావాట్లు) భారీ విద్యుత్ సామర్థ్యంతో ఈ క్యాంపస్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించనున్నారు. ప్రపంచ అగ్రశ్రేణి ఏఐ సంస్థలు, హైపర్‌స్కేలర్లు, అంతర్జాతీయ సంస్థలకు అవసరమైన భారీ కంప్యూటింగ్ మౌలిక వసతులను ఈ కేంద్రం కల్పిస్తుంది. ఆధునిక లిక్విడ్ కూలింగ్ టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, వాటర్-న్యూట్రల్ డిజైన్‌తో పర్యావరణహితంగా దీనిని అభివృద్ధి చేయనున్నారు. దావోస్ ప్రపంచ ఆర్థిక వేదికపై సీఎం రేవంత్ రెడ్డి, టాటా సన్స్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ మధ్య జరిగిన కీలక చర్చలతో ఈ ప్రాజెక్టుకు బీజం పడగా, దేశంలోని మరో ఐదు రాష్ట్రాల నుంచి తీవ్ర పోటీ ఎదురైనప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ఈ మెగా ప్రాజెక్టును తెలంగాణకు సాధించుకుంది.ఈ ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ.. ఇది తెలంగాణకే కాకుండా యావత్ దేశానికే ఒక చారిత్రాత్మక విజయమని పేర్కొన్నారు. భవిష్యత్ ప్రపంచంలో ఏఐ మోడల్స్, సూపర్ కంప్యూటింగ్ సామర్థ్యం కీలక ప్రజా మౌలిక వసతులుగా మారనున్నాయని, ఆ సామర్థ్యం రాష్ట్రంలోనే ఉండటం తెలంగాణకు తిరుగులేని శక్తినిస్తుందన్నారు. టీసీఎస్ తీసుకున్న ఈ నిర్ణయంతో తన కల సాకారమైందని, నూతనంగా నిర్మిస్తున్న 'ఫ్యూచర్ సిటీ' అభివృద్ధికి ఇది బలమైన పునాదిగా నిలుస్తుందని స్పష్టం చేశారు. 'తెలంగాణ రైజింగ్ విజన్-2047' లక్ష్యమైన 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ సాధన దిశగా ఈ పెట్టుబడి కీలక ముందడుగు అని కొనియాడుతూ, ప్రాజెక్టుకు ప్రభుత్వం తరఫున సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కీలక సమావేశంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో పాటు మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పాల్గొన్నారు. టీసీఎస్ సీఈఓ కె.కృతివాసన్, సీవోవో ఆర్తి సుబ్రమణియన్, హైపర్ వాల్ట్ ప్రెసిడెంట్ వి.రాజన్న, హైపర్ వాల్ట్ సీఈఓ దీపేష్ నందా హాజరుకాగా, అమెరికా నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓపెన్ ఏఐ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ఉదయ్ రుద్రరాజు పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సలహాదారు కె. రామకృష్ణారావు, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ బి.అజిత్‌రెడ్డి, టీజీఐఐసీ ఎండీ కె. శశాంక, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా 'సప్త స్వరాలు'.. మౌనిక జన్మదిన వేడుకలు

నారాయణగూడలో జూనపూడి ఫౌండేషన్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సప్త స్వరాలు -- సీజన్ 47' కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రతినిధి మౌనిక కల్లూరి జన్మదిన వేడుకలను సంస్థ నిర్వాహకులు, పలువురు ప్రముఖుల సమక్షంలో ఘనంగా నిర్వహించి, ఆమెకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో గాయనీ గాయకులు ఆలపించిన భక్తి గీతాలు శ్రోతలను విశేషంగా ఆకట్టుకున్నాయి. మధురమైన కృష్ణుడి సంకీర్తనలతో సభా



ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభతో మారుమోగింది. ఇదే వేదికపై వైద్య రంగంలో విశేష సేవలందిస్తున్న ఉదయ్ హాస్పిటల్ సీఈఓ ఎం.వి. మహేందర్ రెడ్డికి ప్రతిష్ఠాత్మక 'యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్స్' అవార్డును ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్స్ సీఎండీ, జూనపూడి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు జూనపూడి రవివర్మ, తెలంగాణ చీఫ్ కోఆర్డినేటర్ లావణ్య, కోఆర్డినేటర్ గంగాధర రెడ్డి, హ్యూమన్ రైట్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజు, ఐకానిక్ అవార్డ్స్ ఫౌండర్ బిషప్ ఆనంద్, బీఎస్ఎన్ఎల్ ప్రసాద్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 'భూభారతి' పేరుతో భూదోపిడీ: కాంగ్రెస్ సర్కార్‌పై బీజేపీ మహాదీక్ష

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 'భూభారతి' అక్రమాలు, సెక్షన్ 22ఏ నిషేధిత భూముల పేరుతో సాగుతున్న అవినీతిని నిరసిస్తూ బీజేపీ తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద భారీ 'మహా దీక్ష' నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సెక్షన్ 22ఏ పేరుతో పేదలు, మధ్యతరగతి ప్రజలు, రైతుల భూములను లాక్కునేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం దుర్మార్గమైన కుట్రలు పన్నుతోందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. హెచ్‌సీయూ, మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల భూములను సైతం కాజేస్తూ, రాష్ట్రాన్ని రియల్ ఎస్టేట్ మాఫియా చేతుల్లో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.గతంలో బీఆర్ఎస్ సర్కార్ 'ధరణి' పేరిట ప్రజలను క్షోభకు గురిచేసి అధికారం కోల్పోయిందని, ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే బాటలో నడుస్తూ అంతకంటే ఘోరమైన పరాభవాన్ని మూటగట్టుకోక తప్పదని



హెచ్చరించారు. ప్రజల సంక్షేమం కంటే కమీషన్లు, రియల్ ఎస్టేట్ దందాలపైనే దృష్టి పెట్టిన ఈ '30 శాతం కమీషన్ల సర్కార్' పేదల భూములపై కన్నేసి ప్రజల్లో తీవ్ర అనిశ్చితిని రేకెత్తిస్తోందని విమర్శించారు. బాధితులకు అండగా నిలబడుతున్న విపక్ష నాయకులను ముందస్తుగా హౌస్ అరెస్టులు చేస్తూ రేవంత్ రెడ్డి ఎమర్జెన్సీ చీకటి రోజులను గుర్తుచేస్తున్నారని మండిపడ్డారు.సెక్షన్ 22ఏ జాబితాలో చేర్చిన భూములను ప్రభుత్వం తక్షణమే సమగ్రంగా సమీక్షించాలని, అర్హత కలిగిన ప్రతి ఆస్తిని నిషేధిత జాబితా నుంచి బేషరతుగా తొలగించాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు బీజేపీ ఈ పోరాటాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తుందని స్పష్టం చేశారు. ఈ మహాదీక్షలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచందర్ రావు, ఎంపీలు డాక్టర్ కె. లక్ష్మణ్, ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రఘునందన్ రావు, డీకే అరుణ, గోడం నగేష్, ఎమ్మెల్సీలు మల్క కొమురయ్య, అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రామారావు పాటిల్, కాటిపల్లి వెంకటరమణారెడ్డి, పైడి రాకేష్ రెడ్డి తదితర ముఖ్య నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955